


మానేరు
# జనత®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

8.10.2026 గురువారం Thursday | సంపుటి (Volume): 11 సంచిక (Issue) : 162 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar

## దసరా పండుగకు 7 వేల ప్రత్యేక బస్సులు

తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కీలక నిర్ణయం!

ప్రత్యేక బస్సుల ఛార్జీలలో మార్పు

.. వివరాలు 2లో



## పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

సమన్వయంతో సమర్థవంతంగా చేపట్టాలి

ఇన్వెస్ట్ తెలంగాణ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం

.. వివరాలు 2లో



# దేశవ్యాప్తంగా 'సర్' ప్రకంపనలు

## వరుసగా రెండో రోజూ ఇండి కూటమి ఎంపీల నిరసన

- సీఈసీ జ్ఞానేశ్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్
- ఓ హోటల్‌లో భోజనానికి ఎంపీలకు ఖర్గే ఆహ్వానం
- లంచ్ తర్వాత బస్సుల్లో జంతర్‌మంతర్‌వైపు కదిలిన నేతలు
- అడ్డుకున్న పోలీసులు, భారీగా బలగాల మోహరింపు
- బైఠాయించినరాహుల్ గాంధీ, ఇతర ఎంపీలు
- రోడ్డుపైనే పడుకొని నిరసన తెలిపిన ప్రియాంక
- విపక్ష నేతలను ఈడ్చుకెళ్లి, బస్సుల్లో తరలించిన పోలీసులు
- నరేంద్ర మోదీ, అమిత్ షాలు మా పోరాటాన్ని ఆపలేరు
- ఎఫ్ఐఆర్‌లు నాకు మెడల్స్ వంటివి: రాహుల్ గాంధీ
- రాజ్యాంగ పరిరక్షణకు ప్రాణత్యాగానికైనా సిద్ధం: ప్రియాంక
- నేడు ఢిల్లీలో భారీ నిరసనలకు ఇండి కూటమి ప్రణాళిక



ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో వరుసగా రెండోరోజైన బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిపక్షాలు కదం తొక్కాయి. ఇండియా కూటమి ఎంపీలు, నాయకుల నిరసన, బైఠాయింపు, నినాదాలు, పోలీసుల నిర్బంధం, అరెస్టులతో ఢిల్లీ మళ్లీ దద్దరిల్లింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు.

- జనతా న్యూస్ 4

# పోరాటం ఆపేది లేదు

- బీజేపీని దేశ ప్రజలు క్షమించరు..
- మోదీ, అమిత్ షా నిరంకుశత్వం
- ప్రజాస్వామ్యయుత ఆందోళనకు అడ్డు
- సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌తో వైదొలగాలి
- ప్రధాని మోదీ రాజీనామా చేయించాలి
- ఢిల్లీ పోలీసులపై సీఎం రేవంత్ ఆగ్రహం



2

దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఇండియా కూటమి ముఖ్య నాయకులను ఢిల్లీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బారాఖంబ పోలీస్ స్టేషన్‌లో ఉన్న రాహుల్ గాంధీని కలిసేందుకు వెళ్లిన తనను కూడా పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

# రెపో రేటు 5.50 శాతానికి పెంపు



4

- 25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ
- ఆగస్టులో ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరిక
- ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో నిర్ణయం
- ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం!!
- 'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చు
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి
- ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడం తప్పదు
- ఎస్‌బీఐ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్

ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా మారుతున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో రెపో రేటు 5.50 శాతానికి చేరింది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో మూడు రోజుల పాటు జరిగిన ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.



4

## నాపై దేశ ప్రజలకే ఎక్కువ హక్కు ఉంది

- కోట్లాది మంది విశ్వాసమే నా అతిపెద్ద బలం
- దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి
- విఘ్నహర్త ఆశీస్సులతో దేశం ప్రగతిపథంలో సాగాలి
- 25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని నరేంద్ర మోదీ

# తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్



- చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరువ
- 19,892 మెగావాట్లకు చేరిన డిమాండ్
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

తెలంగాణలో విద్యుత్ డిమాండ్ చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరినట్లు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాదాపు 20 వేల మెగావాట్లకు చేరువైన డిమాండ్ ఉన్నప్పటికీ.. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించామని చెప్పారు.

3

## శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయానికి నిధులు మంజూరు

- రూ.1108 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ఆరుగురు సభ్యులతో నిపుణుల కమిటీ నియామకం



## కరెంట్ సంక్షోభం కాంగ్రెస్ సృష్టే!

### డిప్యూటీ సీఎం భట్టి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ తీవ్ర ఆగ్రహం

ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా కుంటిసాకులు చెప్తూ సంబంధం లేని కాగితాలు చూపించి డిప్యూటీ సీఎం భట్టి తప్పించుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు 'ఎక్స్' వేదికగా బుధవారం ఆగ్రహం వ్యక్తంచేశారు.



# దసరా పండుగకు 7 వేల ప్రత్యేక బస్సులు

## తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కీలక నిర్ణయం!

## ప్రత్యేక బస్సుల ఛార్జీలలో మార్పు

**హైదరాబాద్, అక్టోబర్ 07 :** దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టీజీఎస్ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 7 వేల ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది.ఇందులో భాగంగా కరీంనగర్ జోన్ నుంచి మొత్తం 3533 బస్సులు నడుపుతోంది. రీజియన్ల వారిగా ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1175, వరంగల్ 530, ఖమ్మం 678, హైదరాబాద్ జోన్ నుంచి 2155 బస్సులు నడుపుతుండగా రీజియన్ల వారిగా మహబూబ్ నగర్ 645, మెదక్ 255 , నల్గొండ 815, రంగారెడ్డి 440. అలాగే గ్రేటర్ హైదరాబాద్ జోన్ నుంచి 1312 దసరా పండగ కు ప్రత్యేక సర్వీసు లను నడపాలని టీజీఎస్ ఆర్టీసీ నిర్ణయించింది. ప్రధానంగా ఈ నెల 9,10,16, 17 తేదీల్లో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఆయా రోజుల్లో రద్దీ మేరకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచేలా టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ప్లాన్ చేసింది. అలాగే, ఈ నెల 25, 26 తేదీల్లో తిరుగు ప్రయాణ రద్దీకి సంబంధించి తగిన ఏర్పాట్లు చేసింది. హైదరాబాద్ లో రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ (నల్ల చెరువు) , ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్బీ, బోయిన్పల్లి, గచ్చిబౌలి తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులను సంస్థ నడుపుతోంది. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం పందల్స్, షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు చేయనుంది. ప్రధాన పండుగులు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ ఏమాత్రం లేనప్పటికీ రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన సంస్థ వెనక్కి తెప్పిస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లలో నడిపిస్తుంది. ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16 ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే 1.5 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటును సంస్థకు ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి ప్రధాన పండుగకు 1.5 వరకు టికెట్ ధరలను ఉమ్మడి కార్పొరేషన్గా ఉ న్నప్పటి నుండి అమలు చేస్తుంది. టీజిఎస్ఆర్టీసీ ఏర్పడిన నాటి నుండి ప్రతి ప్రధాన పండుగకు దీన్ని అమలు చేస్తుంది.ఈ దసరా పండుగకు నడిపే ప్రత్యేక బస్సులకు రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం 1.5 వరకు టికెట్ ధరలను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం సవరించింది. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాలకు తిరిగే స్పెషల్ బస్సులకు మాత్రమే సవరించిన చార్జీలు వర్తిస్తాయి. ఈ నెల 9, 10,16,17 తేదీలతో పాటు తిరుగు ప్రయాణ రద్దీ ఎక్కువగా ఉండే 25,26 తేదీల్లో మాత్రమే సవరించిన చార్జీలు అమల్లో ఉంటాయి. స్పెషల్ బస్సులు మినహా రెగ్యులర్ బస్సుల్లో సాధారణ చార్జీలే అమల్లో ఉంటాయి. రాష్ట్ర ప్రభుత్వ మహాలక్ష్మి పథకంలో భాగంగా దసరా కు నడిపే పల్లె వెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్ ప్రెస్ రెగ్యులర్ , స్పెషల్ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు రవాణా సదుపాయం యథావిధిగా అమల్లో ఉంటుందని టీజీఎస్ ఆర్టీసీ ఎండీ వై.నాగిరెడ్డి స్పష్టం చేశారు. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ ను వెబ్ సైట్ లో బుక్ చేసుకోవాలని యాజమాన్యం తెలిపింది. దసరా కు స్వంత ఊర్లకు వెళ్లే ప్రయాణీకులు ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం ఆర్టీసీ కాల్ సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033 లలో సంప్రదించాలని యాజమాన్యం సూచించింది.

# పెట్టుబడులను ఆకర్షించేందుకు చర్యలు

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

## సమన్వయంతో సమర్థవంతంగా చేపట్టాలి

## ఇన్వెస్ట్ తెలంగాణ తొలి గవర్నింగ్ కౌన్సిల్ సమావేశం

**హైదరాబాద్, అక్టోబర్ 07 :** రాష్ట్రంలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించడం, పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడం, తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇన్వెస్ట్ తెలంగాణ గవర్నింగ్ కౌన్సిల్ తొలి సమావేశం బుధవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడం, పారిశ్రామికవేత్తలకు వేగవంతమైన అనుమతులు, మౌలిక వసతులు, అవసరమైన ప్రభుత్వ సహకారం అందించడం తదితర అంశాలపై సమావేశంలో సమీక్షించారు.తెలంగాణలో పెట్టుబడుల అవకాశాలను దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు, ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన సంస్థలతో నిరంతరం సమన్వయం కొనసాగించాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. పెట్టుబడుల ప్రతిపాదనలను వేగంగా పరిశీలించి, వివిధ శాఖల మధ్య సమన్వయంతో నిర్ణీత కాలవ్యవధిలో కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి కల్పనలో అగ్రగామిగా నిలిపేందుకు ఇన్వెస్ట్ తెలంగాణ కీలక వేదికగా పనిచేయాలని సీఎస్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, శశాంక, అనుదీప్, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ, ఎండీ, అజిత్ రెడ్డి, నిఖిల్ చక్రవర్తి, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# కైంచీ ధామ్ సమీపంలో భారీ ట్రాఫిక్ జామ్!

**నైనితాల్, అక్టోబర్ 07 :** ఉత్తరాఖండ్ నైనితాల్ జిల్లాలోని ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రం కైంచీ ధామ్ వద్ద ఊహించని రీతిలో భారీ ట్రాఫిక్ స్తంభించిపోయింది. నీమ్ కరోలీ బాబా ఆశ్రమ దర్శనం కోసం, ఇటీవల ప్రచారంలోకి వచ్చిన హనుమాన్ అంశ ప్రభావం వల్ల దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు, పర్యాటకులు ఒకేసారి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీంతో భోవాలి-అల్మోడా రహదారిపై ఏకంగా 20 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. కైంచీ ధామ్కు వెళ్లే ప్రధాన రహదారులన్నీ పర్యాటకుల కార్లు, బస్సులు, ద్విచక్ర వాహనాలతో నిండిపోయాయి. గంటల తరబడి వాహనాలు అంగుళం కూడా ముందుకు కదలకుండా నిలిచిపోవడంతో పర్యాటకులు, చిన్న పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కొండ ప్రాంతం కావడంతో ప్రత్యామ్నాయ మార్గాలు లేకపోవడం, ఇరుకైన రహదారులు ఉండటం వల్ల సమస్య మరింత తీవ్రరూపం దాల్చింది. కైంచీ ధామ్ పీఠాధిపతి నీమ్ కరోలీ బాబాకు ప్రపంచవ్యాప్తంగా కోట్ల మంది భక్తులు ఉన్నారు. సెలవు రోజులు లేదా ప్రత్యేక సందర్భాలలో ఇక్కడికి భక్తుల రాక విపరీతంగా పెరుగుతుంది. ఇటీవల సోషల్ మీడియా ప్రచారం, చిత్రాల ప్రభావం, ప్రముఖుల సందర్శనల వార్తల వల్ల యువత, పర్యాటకులు కైంచీ ధామ్ వైపు ఆకర్షితులవుతున్నారు. కొండ ప్రాంతాలలో పెరిగే వాహనాల సంఖ్యకు తగ్గట్లుగా పార్కింగ్ ప్రదేశాలు లేకపోవడం వల్ల రహదారులపైనే వాహనాలు నిలపాల్సి వస్తోంది. ట్రాఫిక్ సమాచారం అందుకున్న వెంటనే నైనితాల్ జిల్లా పోలీసులు, స్థానిక యంత్రాంగం రంగంలోకి దిగాయి. వాహనాలను క్రమబద్ధీకరించడానికి, ప్రత్యామ్నాయ పాయింట్ల వద్ద నిలిపివేయడానికి పోలీసులు గంటల తరబడి శ్రమించారు. రద్దీని నియంత్రించేందుకు కైంచీ ధామ్ మార్గంలో భారీ వాహనాల ప్రవేశంపై తాత్కాలికంగా ఆంక్షలు విధించారు. కొండ ప్రాంతాలలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాలకు వెళ్లే ముందు ప్రయాణికులు ముందస్తుగా ట్రాఫిక్ అప్డేట్స్ తెలుసుకోవాలని, యంత్రాంగం జారీ చేసే మార్గదర్శకాలను పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

# పోరాటం ఆపేది లేదు

**బీజేపీని దేశ ప్రజలు క్షమించరు..**

**మోదీ, అమిత్ షా నిరంకుశత్వం**

**ప్రజాస్వామ్యయుత ఆందోళనకు అడ్డు**

**సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌తో వైదొలగాలి**

**ప్రధాని మోదీ రాజీనామా చేయించాలి**

**ఢిల్లీ పోలీసులపై సీఎం రేవంత్ ఆగ్రహం**



**న్యూఢిల్లీ, అక్టోబర్ 07 :** దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడే వరకు తమ పోరాటం ఆగదని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సహా ఇండియా కూటమి ముఖ్య నాయకులను ఢిల్లీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకోవడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బారాఖంబ పోలీస్ స్టేషన్లో ఉన్న రాహుల్ గాంధీని కలిసేందుకు వెళ్లిన తనను కూడా పోలీసులు అడ్డుకోవడానికి ప్రయత్నించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పోలీసు వ్యవస్థను అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందని ఆరోపించారు. ఓటు హక్కును హరిస్తూ ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తే దేశ ప్రజలు బీజేపీని ఏమాత్రం క్షమించరని ఘాటుగా హెచ్చరించారు. ఈ పోరాటం కేవలం కాంగ్రెస్ పార్టీకి సంబంధించినది కాదని, యావత్ దేశ ప్రజల ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసమని రేవంత్ రెడ్డి తేల్చిచెప్పారు. అక్రమ నిర్బంధాలు, పోలీసుల దౌర్జన్యాలతో కాంగ్రెస్ కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని, లాఠీలు, అరెస్టులతో పోరాటాలను ఆపడం ఎవరి వల్లా కాదని స్పష్టం చేశారు.ఓట్ల తొలగింపు వ్యవహారంలో కేంద్ర ఎన్నికల సంఘం తీరు అత్యంత వివాదాస్పదంగా మారిందని, నిష్పక్షపాతంగా వ్యవహరించడంలో విఫలమైన చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర పాలకుల్లో పెరిగిపోతున్న అసహనానికి ఈ అక్రమ అరెస్టులే నిదర్శనమని, ప్రజల హక్కులను కాపాడే వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోవైపు రాహుల్‌గాంధీకి మద్దతుగా దీక్ష చేపడతానన్న కాంగ్రెస్ పార్టీ నేత జగ్గారెడ్డి తెలిపారు. బీజేపీ, ఈసీకి వ్యతిరేకంగా రాహుల్ పోరాటం చేస్తున్నారన్న జగ్గారెడ్డి రాహుల్‌కు మద్దతుగా కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్డుపైకి వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్ ఎన్ని రోజులు పోరాటం చేస్తే అన్ని రోజులు దీక్ష చేపడతాని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

# తెలంగాణలో పెరిగిన విద్యుత్ డిమాండ్

## చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరువ

## 19,892 మెగావాట్లకు చేరిన డిమాండ్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్, అక్టోబర్ 07 :** తెలంగాణలో విద్యుత్ డిమాండ్ చరిత్రలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 19,892 మెగావాట్లకు చేరినట్లు ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. దాదాపు 20 వేల మెగావాట్లకు చేరువైన డిమాండ్ ఉన్నప్పటికీ.. రాష్ట్రంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా కొనసాగించామని చెప్పారు. ప్రజా భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణలో విద్యుత్ డిమాండ్ పొరుగు రాష్ట్రాలతో పోలిస్తే గణనీయంగా పెరిగిందన్నారు. కర్ణాటకలో గరిష్ఠ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లలోపే ఉండగా.. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 13 వేల మెగావాట్లుగా ఉందని తెలిపారు. ఈ రాష్ట్రాల కంటే తెలంగాణలో విద్యుత్ వినియోగ డిమాండ్ ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. రికార్డు స్థాయిలో విద్యుత్ డిమాండ్ నమోదైనప్పటికీ.. వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంలో కీలకపాత్ర పోషించిన విద్యుత్ సంస్థల సిబ్బందిని భట్టి విక్రమార్క అభినందించారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ , ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ , విద్యుత్ పంపిణీ సంస్థలు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ స్థాయిలో డిమాండ్ ఉన్నప్పటికీ సరఫరాను కొనసాగించగలిగామని తెలిపారు. ఇదే సమయంలో రాష్ట్ర విద్యుత్ రంగంపై కొందరు నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క విమర్శించారు. తెలంగాణ స్టేట్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ , ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ ఆఫ్ తెలంగాణ , విద్యుత్ పంపిణీ సంస్థలను ప్రైవేటీకరించే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. అలాగే రాష్ట్ర విద్యుత్ సంస్థలను పబ్లిక్‌గా లిస్ట్ చేయడం లేదా వాటిని ప్రభుత్వ రంగం నుంచి తప్పించే ప్రతిపాదన కూడా లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మరింత బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. నెహ్రూ అనుసరించిన ఆర్థిక విధానాలను ప్రస్తావించిన భట్టి.. మిశ్రమ ఆర్థిక వ్యవస్థతో పాటు బలమైన ప్రభుత్వ రంగ సంస్థలు కాంగ్రెస్ విధానంలో కీలక భాగమని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేస్తూనే రాష్ట్ర అభివృద్ధికి అనుగుణంగా విద్యుత్ రంగాన్ని మరింత పటిష్టం చేస్తామని తెలిపారు.

# రైతన్న అరచేతిలో పరిష్కారం

## కిసాన్ హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు

## మొబైల్ ఫో న్ ద్వారా సేవలకు మరో ముందడుగు

**హైదరాబాద్, అక్టోబర్ 07 :** వ్యవసాయ విస్తరణ అధికారి నుంచి కమిషనరేట్ స్థాయి అధికారుల వరకు రైతులకు ఇప్పటికే వ్యవసాయ విస్తరణ సేవలు అందుతున్నాయి. వీటికి అదనంగా, రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం అరచేతిలోని మొబైల్ ఫోన్ ద్వారానే సలహాలు పొందేందుకు వీలుగా కిసాన్ హెల్ప్‌లైన్ సెంటర్ మరో ముందడుగుగా నిలుస్తోంది. పంటకు తెగులు సోకినా, ఎరువు ఎంత వేయాలో తెలియకపోయినా, ప్రభుత్వ పథకం అందకపోయినా రైతులు టోల్ ఫ్రీ నంబర్ 1800-180-1551 కు ఫోన్ చేస్తే చాలు. తెలుగులోనే తక్షణ సలహా, సమాచారం అందుతాయి. సేవలు ప్రతిరోజూ ఉదయం 6:00 గంటల నుంచి రాత్రి 10:00 గంటల వరకు, వారంలో 7 రోజులూ అందుబాటులో ఉంటాయి. కేంద్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2004 నుంచి దేశవ్యాప్తంగా అమలవుతున్న ఈ కేంద్రం, తెలంగాణ రైతుల కోసం హైదరాబాద్లోని వ్యవసాయ కమిషనర్ మరియు సంచాలకుల కార్యాలయంలో పనిచేస్తోంది. సలహాలతో పాటు, వ్యవసాయ పథకాలకు సంబంధించిన రైతుల ఫిర్యాదులను కూడా ఇదే నంబర్ ద్వారా తెలియజేయవచ్చు. "రైతుల ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" ఇదే డిజిటల్ వేదికపై అందుబాటులో ఉండగా, సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో కేంద్రం సహాయపడుతుంది. ఈ సేవలు మారుమూల గ్రామాల్లోని ప్రతి రైతుకూ తెలిసేలా, క్షేత్రస్థాయి వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు విస్తృతంగా అవగాహన కల్పించాలని, రైతులు తమ సందేహాల నివృత్తికి, సమస్యల పరిష్కారానికి ఈ టోల్ ఫ్రీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ సంచాలకులు డా. బి. గోపి, ఐ.ఏ.ఎస్ సూచించారు.

# శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయానికి నిధులు మంజూరు

## రూ.1108 కోట్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం

## ఆరుగురు సభ్యులతో నిపుణుల కమిటీ నియామకం



**హైదరాబాద్, అక్టోబర్ 07 :** మూసీ ఒడ్డున శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి మరో కీలక ముందడుగు పడింది. ఆలయ నిర్మాణంతో పాటు అనుసంధాన రహదారి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.1108 కోట్ల మంజూరు చేసింది. ఆలయ కాంప్లెక్స్ నిర్మాణానికి అవసరమైన సాంకేతిక సలహాలు ఇవ్వడంతో పాటు డిజైన్లు ఖరారు చేసేందుకు ఆర్అండ్‌బీ ఇంజినీర్ ఇన్ ఛీఫ్ నేతృత్వంలో ఆరుగురు సభ్యుల ప్రత్యేక కమిటీని నియమించింది.మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో భాగంగా మంచిరేవుల వద్ద నది ఒడ్డున శ్రీ ఓంకారేశ్వర స్వామి దేవాలయం పునర్నిర్మాణం, అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం రూ.1108 కోట్లు మంజూరు చేసింది. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టులో నదిని శుద్ధి చేసి మళ్లీ వినియోగంలోకి తీసుకురావడంతో పాటు పరిసరాల్లో సాంస్కృతిక, ఆధ్యాత్మిక పర్యాటకాన్ని కూడా అభివృద్ధి చేసేలా ప్రభుత్వం ప్రణాళిక చేస్తోంది. అందులో భాగంగానే మంచిరేవుల వద్ద శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయనుంది.ఈ ఏడాది మార్చి 28న చరిత్రాత్మక, పురాతన శ్రీ వీరభద్రస్వామి ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆలయ అభివృద్ధితో పాటు అనుసంధాన రహదారి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆలయ ఆర్కిటెక్చర్‌కు రూ.599 కోట్లు సివిల్, ప్లంబింగ్, ఎలక్ట్రికల్ ఇతర పనులకు మరో రూ.350 కోట్లు మంజూరు చేసింది. మంచిరేవులలోని ఇస్తానా విల్లాస్ నుంచి కీర్తి వెస్ట్ విండ్ విల్లాస్ వరకు గ్రేహౌండ్స్, యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ పక్కనుంచి ఆలయానికి చేరుకునేలా రెండున్నర కిలోమీటర్లు ఆరు లేన్ల వందడుగుల రహదారి నిర్మించేందుకు మరో రూ.160 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది.శ్రీఓంకారేశ్వరస్వామి ఆలయం అభివృద్ధి కోసం సాంకేతిక నిపుణుల కమిటీని కూడా ప్రభుత్వం నియమించింది. ఆర్అండ్‌బీ ఇంజినీర్ ఇన్ చీఫ్ ఛైర్మన్‌గా, పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఈ ఇన్ సీ కో ఛైర్మన్‌గా, మూసీ రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చీఫ్ ఇంజినీర్ కన్వీనర్‌గా ఉండే ఈ కమిటీలో దేవదాయ శాఖ సీఈ, ఆలయ నిర్మాణ నిపుణుడు శిల్పి డాక్టర్ ఇ.శివంగి రెడ్డి, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ ఆలయ అభివృద్ధి కోసం సాంకేతిక సలహాలు ఇవ్వడంతో పాటు డిజైన్లు, ధరలను ఖరారు చేస్తుంది.

SCHOOL OF

# EDU APPROACH

EDU APPROACH PROFESSIONALS PVT. LTD.

*Where Excellence Meets Innovation in Education!*

5 YEARS OF TRANSFORMING ASPIRATIONS INTO ACHIEVEMENTS

# JEE | NEET | IIT FOUNDATION

## 2026 – 2027

**FOUNDATION TODAY, SUCCESS TOMORROW!**



**ADMISSIONS OPEN**

**NEW ONLINE BATCHES**

Expert Guidance. Concept Clarity. Proven Results.




**YAMSANI SHIVA KUMAR**

Chairman & Chief Mentor – Physics

24+ Years of Excellence in Teaching & Mentoring

LIVE ONLINE CLASSES | EXPERT FACULTY | WEEKLY TESTS | PERSONALIZED MENTORING | PERFORMANCE ANALYSIS

## JEE
MAINS & ADVANCED

### WE TEACH

**PHYSICS**
- Mechanics
- Thermodynamics
- Waves & Optics
- Electricity & Magnetism
- Modern Physics

**CHEMISTRY**
- Physical Chemistry
- Organic Chemistry
- Inorganic Chemistry

**MATHEMATICS**
- Algebra
- Calculus
- Coordinate Geometry
- Trigonometry
- Vector 3D
- Probability
- Sequence & Series
- Statistics

Concept Building
Problem Solving | PYQ Practice
Mock Tests | Doubt Sessions

## NEET

### WE TEACH

**PHYSICS**
- Mechanics
- Thermodynamics
- Waves & Optics
- Electricity & Magnetism
- Modern Physics

**CHEMISTRY**
- Physical Chemistry
- Organic Chemistry
- Inorganic Chemistry

**BIOLOGY**
- Botany (Class 11 & 12)
- Zoology (Class 11 & 12)
- Human Physiology
- Genetics & Evolution
- Plant Physiology
- Ecology & Environment

NCERT Based Teaching
Concept Clarity | NEET PYQs
Test Series | Doubt Solving

## IIT FOUNDATION
CLASSES 6 – 10 (ALL BOARDS)

### WE TEACH

**MATHEMATICS**
- Number System
- Algebra
- Geometry
- Mensuration
- Data Handling
- Logical Reasoning

**SCIENCE**
- Physics Fundamentals
- Chemistry Basics
- Life Sciences
- Earth & Space
- Experiments & Activities

Strong Concepts
Regular Assessments | Olympiad
Foundation for JEE/NEET Success

**OUR PROMISE**
- Conceptual Learning
- Regular Tests & Analysis
- Result Oriented Approach
- Individual Attention
- Holistic Development

*Big Dreams. Right Guidance. Brighter Future.*

**Edu Approach Professionals Pvt. Ltd.**

+91 94904 55545
eduapproach@gmail.com
www.schoolofeduapproach.com

SCAN TO KNOW MORE

*TAKE THE RIGHT STEP TOWARDS YOUR DREAM!*

*We Guide. You Achieve.*

CALL / WHATSAPP NOW

**94904 55545**

WhatsApp for Enquiries

SCAN TO ENQUIRE

GUIDING MINDS | BUILDING FUTURES | CREATING POSSIBILITIES

# యువత నైపుణ్యమే తెలంగాణకు బలం

## ప్రపంచ సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానం

## ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు




**హైదారాబాద్, అక్టోబర్ 07 :** తెలంగాణకు ఉన్న అతిపెద్ద బలం యువతలోని నైపుణ్యం, ప్రతిభ, ప్రపంచ స్థాయి పోటీతత్వమేనని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. ఈ ప్రతిభ కారణంగానే హైదరాబాద్ సాంకేతిక, ఆవిష్కరణ, ఆర్థిక సేవలు, గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్లకు (జీసీసీ) దేశంలోనే ప్రముఖ గమ్యస్థానంగా ఎదుగుతోందని వెల్లడించారు. జూబ్లీహిల్స్‌లో బుధవారం నాడు జరిగిన డిఇ షా షా ఇండియా 30వ వార్షికోత్సవ వేడుకల్లో మంత్రి శ్రీధర్‌బాబు పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్‌లో డీఈ షా మూడు దశాబ్దాల ప్రస్థానం నగరంపై, తెలంగాణలోని ప్రతిభావంతులైన మానవ వనరులపై ఆ సంస్థకు ఉన్న దీర్ఘకాలిక విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. ఈ సందర్భంగా డిఇ షా గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్లు ఎడ్డీ ఫిష్‌మన్, అనూప్ ప్రసాద్, నీల్ కాట్జ్‌కు మంత్రి అభినందనలు తెలిపారు. సంస్థ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్లు చైతన్య గొర్రెపాటి, లక్ష్మీ ప్రసాద్ కోనేటితో పాటు సంస్థలోని మొత్తం బృందానికి శుభాకాంక్షలు చెప్పారు. హైదరాబాద్ సామర్థ్యాన్ని తొలినాళ్లలోనే గుర్తించిన ప్రపంచస్థాయి ఆర్థిక, సాంకేతిక సంస్థల్లో డిఇ షా ఒకటని శ్రీధర్‌బాబు అన్నారు. 1996లో హైదరాబాద్‌లో తొలి భారత కార్యాలయాన్ని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. "సుమారు 20 మందితో ప్రారంభమైన డిఇ షా ఇండియా ప్రస్థానం ఇవ్వాళ హైదరాబాద్, బెంగళూరు, గురుగ్రామ్‌లలో 2,000 మందికి పైగా ఉద్యోగులతో విస్తరించింది. సాంకేతికత, ఆర్థిక పరిశోధన, ఫైనాన్షియల్ ఆపరేషన్స్, కార్పొరేట్ విభాగాల్లోని సంస్థ బృందాలు ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నాయి" అని మంత్రి తెలిపారు. మూడు దశాబ్దాలుగా డీఈ షా సాధించిన వృద్ధి హైదరాబాద్ ఎదుగుదలతో ముడిపడి ఉందన్నారు. నగరం ఇప్పుడు ప్రపంచస్థాయి సాంకేతిక, ఆర్థిక సేవల సంస్థలకు కేంద్రంగా మారిందని చెప్పారు. "హైదరాబాద్ గత మూడు దశాబ్దాల్లో ఎంతో మారింది. సాంకేతికత, ఆవిష్కరణలు, ఆర్థిక సేవలు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు దేశంలోనే ప్రముఖ కేంద్రంగా ఎదిగింది. యువతలోని నైపుణ్యం, ప్రతిభే మన ప్రధాన బలం" అని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ సంస్థలు కేవలం తమ కార్యకలాపాలను నిర్వహించే ప్రదేశంగా కాకుండా.. కొత్త ఆవిష్కరణలు, అత్యున్నత విలువ కలిగిన కార్యకలాపాలు, భవిష్యత్ సాంకేతికతల అభివృద్ధికి తెలంగాణను కేంద్రంగా ఎంచుకునేలా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. "ప్రపంచ సంస్థలు ఇక్కడ విస్తరించాలి. ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలి. అత్యున్నత నైపుణ్యంతో కూడిన ఉద్యోగాలను సృష్టించాలి. ఇందుకు అవసరమైన అనుకూల వాతావరణాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తోంది" అని చెప్పారు. డిఇ షా నియోపొలిస్‌లో ఏర్పాటు చేస్తున్న కొత్త కార్యాలయాన్ని మంత్రి స్వాగతించారు. హైదరాబాద్‌పై సంస్థకు ఉన్న దీర్ఘకాలిక నమ్మకానికి ఇది మరో నిదర్శనమన్నారు. "నియోపొలిస్‌లో డిఇ షా ఏర్పాటు చేస్తున్న కొత్త కార్యాలయం కేవలం మరో కార్యాలయం కాదు. హైదరాబాద్ భవిష్యత్తుపై, తెలంగాణ వృద్ధి ప్రయాణంపై ఆ సంస్థకు ఉన్న విశ్వాసానికి ఇది బలమైన సంకేతం" అని శ్రీధర్‌బాబు అన్నారు. కొత్త కార్యాలయం ద్వారా హైదరాబాద్‌లో డీఈ షా కార్యకలాపాలు మరింత విస్తరించేందుకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. "ఈ విస్తరణను తెలంగాణ స్వాగతిస్తోంది. రానున్న రోజుల్లో డీఈ షా రాష్ట్రంలో మరింతగా విస్తరిస్తుందని ఆశిస్తున్నాం" అని మంత్రి చెప్పారు. ప్రపంచస్థాయి సంస్థల విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. "డిఇ షా నాయకత్వానికి నేను హామీ ఇస్తున్నాను. మీ వృద్ధి, విస్తరణకు తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుంది. మౌలిక వసతులు, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార నిర్వహణలో సౌలభ్యం, ఆవిష్కరణలకు మరింత ప్రాధాన్యం ఇస్తాం" అని శ్రీధర్‌బాబు అన్నారు. ప్రపంచ సాంకేతిక, ఆర్థిక సేవల సంస్థలకు తెలంగాణను మరింత ఆకర్షణీయ గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# కరెంట్ సంక్షోభం కాంగ్రెస్ సృష్టే!

## డిప్యూటీ సీఎం భట్టి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ తీవ్ర ఆగ్రహం

**హైదరాబాద్, అక్టోబర్ 7 :** ప్రతిపక్షం లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా కుంటిసాకులు చెప్తూ సంబంధం లేని కాగితాలు చూపించి డిప్యూటీ సీఎం భట్టి తప్పించుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ఎల్పీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ హరీశ్‌రావు 'ఎక్స్' వేదికగా బుధవారం ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యుత్తు వినియోగదారులపై ట్రూ అప్ చార్జీల పేరిట రూ. 5,420 కోట్ల అదనపు భారాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మో పిందని హరీశ్‌రావు విమర్శించారు. పండుగ పూట ఈ భారాన్ని రద్దు చేయాల్సిందిపోయి, ప్రజల నుంచి ముకుపిండి వసూలు చేస్తామ ని అధికారులతో చెప్పించడం ప్రజా వ్యతిరేక పాలనకు నిదర్శనమని తెలుపుతూ భట్టి మీడియా సమావేశంపై మండిపడ్డారు.

### కరెంట్ కోతలు లేవనడం అబద్ధం

రాష్ట్రంలో ఎకడా కరెంట్ కోతలు లేవని ప్రభుత్వం చెప్పడం పచ్చి అబద్ధమని హరీశ్‌రావు ఆరోపించారు. సరఫరా సక్రమంగా ఉంటే రైతులు సబ్‌స్టేషన్ల వద్ద ఎందుకు ధర్నా లు చేస్తున్నారని ప్రశ్నించారు. చేతికొచ్చిన పంటను కాపాడుకోవడానికి సాగునీరు, వి ద్యుత్తు లేక రైతులు అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. లో-వోల్టేజ్ సమస్యతో మోటర్లు కాలిపోతున్నాయని, కరెంట్ ఎప్పు డు వస్తుందో తెలియక రాత్రిళ్లు పొలాల వద్ద వేచిచూస్తూ పాముకాట్లకు గురై రైతులు ప్రా ణాలు కోల్పోతున్నారని విచారం వ్యక్తంచేశారు. నెహ్రూ సోషలిజం పేరు చెప్పే ప్రభు త్వం యాదాద్రి ప్లాంట్‌లో కోల్, యాష్ విభాగాలను ప్రైవేట్ సంస్థలకు అప్పగించిందని దుయ్యబట్టారు.

### సంక్షోభం కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమే

రాష్ట్రంలో నెలకొన్న విద్యుత్ సంక్షోభం ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ఫలితమేనని హరీశ్‌రావు స్పష్టంచేశారు. యాదాద్రి పవర్ ప్లాంట్‌కు 14 ఎంటీపీఏ బొగ్గు కేటాయింపులు ఉన్నప్పటికీ, లేవని డిప్యూటీ సీఎం అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. సింగరేణి విద్యుత్తును రాజస్థాన్‌కు ఎందుకు కట్టబెట్టారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కండ్లు తెరిచి ని రంతర విద్యుత్తు సరఫరా చేయాలని, 5,420 కోట్ల ట్రూ అప్ చార్జీల భారాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలపక్షాన బీఆర్ఎస్ పోరాటాలు చేస్తుందని హరీశ్‌రావు హెచ్చరించారు.

### మంత్రి జూపల్లి వ్యాఖ్యలు హాస్యాస్పదం

పంటలకు నీళ్లివ్వడానికి, నిరంతర విద్యు త్తు సరఫరాకు ఎల్ నినో అడ్డొస్తున్నదని ప్రభు త్వం చెప్తున్నదని ఎద్దేవా చేశారు. కానీ మద్యం ఉత్పత్తి, అమ్మకాల విషయంలో మాత్రం అదే ఎల్ నినో ఎందుకు అడ్డురావడం లేదని ప్ర శ్నించారు. ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి వ్యాఖ్యలపై హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో కరెంట్ కోతలు, సాగునీటి కొరతపై ప్రభుత్వం చెప్తున్న కారణాలు హాస్యాస్పదంగా ఉన్నాయని విమర్శించారు.

# యాసంగిలో వరి బదులు ఆరుతడి పంటలే మేలు

## వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ సూచన

**హైదారాబాద్, అక్టోబర్ 07 :** ఎల్‌నినో ప్రభావం వల్ల ఈసారి వర్షాలు, ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉన్నందున, రానున్న యాసంగిలో రైతులు వరికి బదులు తక్కువ నీటితో పండే పంటల వైపు మళ్లేలా చూడాలని వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, ఐ.ఏ.ఎస్. జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రబీ 2026-27 కార్యాచరణ ప్రణాళికపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీటి లభ్యత తక్కువగా ఉండే పరిస్థితుల్లో వరి సాగు రైతులకు నష్టం కలిగించే ప్రమాదం ఉందన్నారు. అందువల్ల స్వల్పకాలిక పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలతో పాటు మంచి ఆదాయాన్నిచ్చే కూరగాయల సాగును ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి రైతూ తన ప్రాంతంలోని భూగర్భ జలాల లభ్యతను చూసుకున్న తరువాతే పంటను ఎంచుకునేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) శాస్త్రవేత్త ఈ యాసంగిలో ఎల్‌నినో వల్ల వాతావరణంలో చోటుచేసుకునే మార్పులు, వర్షపాత స్థితి, ఉష్ణోగ్రతల అంచనాలను అధికారులకు వివరించారు. కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధనా సంస్థ (క్రిడా) శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో తీసుకోవలసిన చర్యలను వివరిస్తూ, భూగర్భ జలాల లభ్యత ఆధారంగానే పంటల ఎంపిక, సాగు జరగాలని స్పష్టం చేశారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలమట్టాలను దృష్టిలో ఉంచుకుని వరికి బదులు ఆరుతడి పంటలను ఎంచుకోవాలని సూచించారు. పప్పుధాన్య, నూనెగింజల, కూరగాయల పంటలకు అనువైన విత్తన కాలాలను కూడా వివరించారు. వ్యవసాయ, ఉద్యాన విశ్వవిద్యాలయాల శాస్త్రవేత్తలు ఈ సీజన్‌లో రైతులు సాగు చేయడానికి అనువైన పంట రకాలను సిఫార్సు చేశారు. యాసంగి సీజన్‌లో రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో, సరిపడా అందుబాటులో ఉండేలా సరఫరా పరిస్థితిని కూడా కమిషనర్ సమీక్షించారు. రాష్ట్రంలో 2025-26లో 26 జిల్లాల్లో నత్రజని,భాస్వరం ఎరువుల వినియోగ నిష్పత్తులు జాతీయ సగటు (9.7 : 3.7 : 1) కంటే అధికంగా నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో రైతులు శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకు మాత్రమే ఎరువులను వినియోగించేలా క్షేత్రస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి, ఐ.ఏ.ఎస్. జిల్లా అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి, ఐ.ఏ.ఎస్., ఉద్యానవన శాఖ సంచాలకులు డాక్టర్ యాస్మీన్ బాషా, ఐ.ఏ.ఎస్. పాల్గొన్నారు. వీరితో పాటు వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు; ఇక్రిశాట్, క్రిడా, ఐఎండీ, ఐఐఆర్ఆర్, ఐఐఎంఆర్, ఐఐఓఆర్ సంస్థల శాస్త్రవేత్తలు; ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యానవన విశ్వవిద్యాలయాలకు చెందిన శాస్త్రవేత్తలు జిల్లా వ్యవసాయ అధికారులు జిల్లా ఉద్యానవన అధికారులు మార్కెటింగ్ మరియు సహకార శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఈశాన్య ఢిల్లీలో కుప్పకూలిన 5 అంతస్థుల భవనం

## ఇళ్ల నుంచి రోడ్లపైకి పరుగులు తీసిన ప్రజలు

## శిథిలాల తొలగింపు చర్యలను వేగవంతం

**న్యూఢిల్లీ, అక్టోబర్ 07 :** దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని సీమాపురి ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం ఓ ఐదు అంతస్తుల భవనం పేకమేడలా కుప్పకూలింది. కళ్లముందే భారీ భవనం నేలమట్టం కావడంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు, హాహాకారాలు చెలరేగాయి. భారీ ఎత్తున శబ్దం రావడంతో స్థానికులు భయంతో ఇళ్ల నుంచి రోడ్లపైకి పరుగులు తీశారు. బుధవారం మధ్యాహ్నం సుమారు 3:15 గంటల సమయంలో భవనం కూలిపోయినట్లు ఫైర్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందింది. సమాచారం అందిన వెంటనే ఢిల్లీ అగ్నిమాపక సిబ్బంది, స్థానిక పోలీసులు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. శిథిలాల తొలగింపు చర్యలను వేగవంతం చేశాయి. జిల్లా డీసీపీ ఆర్తి బీనా స్వయంగా ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి సహాయక చర్యల్లో పాలుపంచుకున్నారు. శిథిలాల కింద చిక్కుకున్న ఇద్దరు చిన్నారులతో సహా మొత్తం నలుగురిని బయటకు తీశారు. తీవ్రంగా గాయపడిన వారిని వెంటనే సమీపంలోని రాజీవ్ గాంధీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. అయితే భవన యజమానితో పాటు ఒకే కుటుంబానికి చెందిన సుమారు ఆరుగురు వ్యక్తులు ఇంకా శిథిలాల కిందే చిక్కుకుని ఉన్నట్లు తెలుస్తోంది. శిథిలాల కింద ఊపిరాడక అల్లాడుతున్న వారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రెస్క్యూ సిబ్బంది శ్రమిస్తున్నారు. ప్రమాదానికి గురైన భవనం కేవలం 25 చదరపు గజాల విస్తీర్ణంలోనే నిర్మించినట్లు ప్రాథమిక నివేదికలు స్పష్టం చేస్తున్నాయి. గ్రౌండ్ ఫ్లోర్‌లో దుకాణాలు ఉండగా, పైన నాలుగు అంతస్తులను నివాసాల కోసం కేటాయించారు. ఈ భవన నిర్మాణం గతేడాదే పూర్తయినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇంత తక్కువ విస్తీర్ణంలో సరైన పునాదులు, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నాలుగు అంతస్తుల నిర్మాణం చేపట్టడం వల్లే ఈ దుర్ఘటన జరిగిందా అనే కోణంలో అధికారులు ఆరా తీస్తున్నారు. భవనం కూలిన ఘటనతో ఆ పరిసర ప్రాంతాల్లో తీవ్ర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక అడ్వైజరీ జారీ చేశారు. సీమాపురి రౌండ్‌అబౌట్, డీఎల్ఎఫ్ భోపురా, పరిసర మార్గాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని, వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు.

# ఈజీ మనీ ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## హెచ్చరించిన తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో

## సైబర్ మోసాలు చేస్తున్న 101 మంది అరెస్ట్

**హైదారాబాద్, అక్టోబర్ 07 :** ఒక్క బ్యాంక్ అకౌంట్ ఇస్తే డబ్బులు వస్తాయి.. కమీషన్ తీసుకోండి.. ఈజీ మనీ! సోషల్ మీడియా, మెసేజింగ్ యాప్స్‌లో ఇలాంటి మెసేజ్‌లు చూసి చాలామంది పెద్దగా పట్టించుకోరు. కానీ ఇలాంటి చిన్న ఆఫర్లే చివరకు భారీ సైబర్ క్రైమ్ నెట్‌వర్క్‌లో భాగం చేసే ప్రమాదం ఉంది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో నిర్వహించిన భారీ మల్టీ-స్టేట్ ఆపరేషన్ ఇప్పుడు ఇదే విషయాన్ని బయటపెట్టింది. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో ఏకకాలంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో 18 మంది మహిళలు సహా 101 మంది నిందితులు అరెస్టయ్యారు. వీరి ద్వారా సుమారు 17 కోట్ల మోసపూరిత లావాదేవీలు జరిగినట్లు పోలీసులు గుర్తించారు. సెప్టెంబర్ 23 నుంచి రెండు వారాల పాటు కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, పుదుచ్చేరిలో ఈ ఆపరేషన్ కొనసాగింది. అసలు ఈ నెట్‌వర్క్‌లో ముఖ్యమైన పాత్ర పోషించింది మ్యూల్ బ్యాంక్ అకౌంట్స్. అంటే.. సైబర్ మోసగాళ్లు తమ పేర్లపై కాకుండా ఇతరుల బ్యాంక్ ఖాతాలను డబ్బులు స్వీకరించడానికి, ట్రాన్స్‌ఫర్ చేయడానికి ఉపయోగించుకోవడం. ఇందుకోసం కొందరు ఏజెంట్లు కమీషన్ తీసుకుని బ్యాంక్ ఖాతాలను సైబర్ నేరగాళ్లకు సమకూర్చినట్లు దర్యాప్తులో తేలింది. అరెస్టయిన 101 మందిలో 19 మంది ఏజెంట్లు, 81 మంది మ్యూల్ అకౌంట్ హోల్డర్లు ఉన్నారు. అంటే నా అకౌంట్ మాత్రమే కదా.. నేను ఏం చేశాను? అనే నిర్లక్ష్యం ఎంత ప్రమాదకరమో ఈ కేసు చెబుతోంది. అంతేకాదు.. ఈ నిందితుల బ్యాక్‌గ్రౌండ్ చూస్తే సైబర్ క్రైమ్ అంటే కేవలం చదువు లేని వాళ్లు లేదా నిరుద్యోగులే చేస్తారనే అపోహ కూడా తప్పని అర్థమవుతోంది. అరెస్టయిన వారిలో వ్యాపారులు, ప్రైవేట్ ఉద్యోగులు, గృహిణులు, డ్రైవర్లు, సేల్స్-మార్కెటింగ్ ఉద్యోగులు ఉన్నారు. ఒక టాటా క్యాపిటల్ ఉద్యోగి కమీషన్ కోసం సైబర్ మోసగాళ్లకు మ్యూల్ అకౌంట్లు సమకూర్చినట్లు ఆరోపణలు ఎదుర్కొంటుండగా, ఒక ఫ్లిప్‌కార్ట్ ఉద్యోగి తన బ్యాంక్ అకౌంట్‌ను మోసపూరిత లావాదేవీలకు ఉపయోగించేందుకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. మరో నిందితుడికి దేశవ్యాప్తంగా 50 సైబర్ క్రైమ్ కేసులతో సంబంధాలు ఉన్నట్లు తేలింది. ఇంకొకరికి 60 కేసులతో సంబంధం ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 101 మందిలో 50 మందికి దేశవ్యాప్తంగా ఐదుకు పైగా నేర సంబంధాలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. దర్యాప్తులో మరో షాకింగ్ విషయం కూడా బయటపడింది. మ్యూల్ అకౌంట్ల ద్వారా వచ్చిన డబ్బును ఏటీఎంల నుంచి విత్‌డ్రా చేయడం, ఇతర ఖాతాలకు బల్క్ ట్రాన్స్‌ఫర్లు చేయడం, విదేశీ లావాదేవీలకు ఉపయోగించడం వంటి మార్గాల్లో తరలించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ పనికి అకౌంట్ హోల్డర్లు, మధ్యవర్తులకు మోసపూరిత మొత్తంలో 5 శాతం వరకు కమీషన్ ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. అంటే సోషల్ మీడియాలో కనిపించే 'అకౌంట్ ఇవ్వండి.. కమీషన్ తీసుకోండి' అనే ఈజీ మనీ ఆఫర్ వెనుక ఎంత పెద్ద నెట్‌వర్క్ ఉండొచ్చో ఊహించుకోవచ్చు. ఈ ఆపరేషన్‌లో ఏడు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లలో నమోదైన 51 కేసులకు సంబంధించి అరెస్టులు జరిగాయి. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 1,172 నేర సంబంధాలు గుర్తించగా, అందులో 206 తెలంగాణకు సంబంధించినవిగా గుర్తించారు. ఇక యువత ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏంటంటే.. ఓటీపీ, సిమ్, కేవైసి వివరాలు, సోషల్ మీడియా ప్రొఫైల్ కూడా నేరగాళ్లకు ఆయుధాలుగా మారొచ్చు. పార్ట్‌టైమ్ జాబ్, ఇన్‌స్టంట్ ఇన్‌కమ్, ట్రేడింగ్ ప్రాఫిట్, క్రిప్టో రిటర్న్స్, టాస్క్ కంప్లీట్ చేసి డబ్బు సంపాదించండి అంటూ వచ్చే ప్రతి ఆఫర్ నిజం కాదు. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో పోలీసులు, కస్టమ్స్, కొరియర్ అధికారులు అంటూ వీడియో కాల్స్ చేసి డబ్బులు అడిగితే వెంటనే అప్రమత్తం కావాలి. ఎవరైనా మీ అకౌంట్‌ను ఉపయోగించుకోవడానికి కమీషన్ ఆఫర్ చేసినా.. ఒక్కసారి మాత్రమే అని చెప్పినా.. ఒప్పుకోకండి. ఎందుకంటే మీ అకౌంట్‌లో జరిగిన ట్రాన్సాక్షన్‌కు మీరు కూడా సమాధానం చెప్పాల్సి రావచ్చు. తెలియని లింకులపై క్లిక్ చేయకండి, ఓటీపీలు లేదా బ్యాంకింగ్ వివరాలు ఎవరికీ చెప్పకండి, సోషల్ మీడియాలో వచ్చిన అకౌంట్లకు డబ్బులు పంపకండి. ఏదైనా సైబర్ మోసం జరిగితే ఆలస్యం చేయకుండా 1930కు కాల్ చేయండి ఫిర్యాదు చేయండి. ఈ ఆపరేషన్ చెప్పే అసలు మెసేజ్ ఒక్కటే.. ఈజీ మనీ అనిపించే ప్రతి ఆఫర్.. ఈజీ మనీ కాకపోవచ్చు. ఒక్క బ్యాంక్ అకౌంట్ ఇవ్వడం కూడా మీ జీవితాన్ని సైబర్ క్రైమ్ కేసులోకి లాగొచ్చు.

# వరంగల్‌లో మైనర్ల హల్‌చల్

## తల్వార్‌తో బైక్‌పై తిరుగుతున్న యువకులు

**వరంగల్, అక్టోబర్ 07 :** నగరంలో ఆకతాయిల ఆగడాలు కలవరపెడుతున్నాయి. తాజాగా నలుగురు మైనర్లు ఒకే బైక్‌పై తిరుగుతూ.. చేతిలో తల్వార్‌తో హల్‌చల్ చేసిన ఘటన కలకలం రేపింది. కరీమాబాద్‌లోని వీరన్నగుడి ప్రాంతంలో తెల్లవారుజామున ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారడంతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.వీరన్నగుడి ప్రాంతంలో నలుగురు యువకులు ఒకే బైక్‌పై తిరుగుతూ హడావుడి చేసినట్లు వైరల్ అవుతున్న వీడియోలో కనిపిస్తోంది. వారిలో ఓ వ్యక్తి చేతిలో తల్వార్ పట్టుకుని ఉన్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా.. తమను చూసి మొరుగుతున్న వీధికుక్కలపై తల్వార్‌తో దాడికి యత్నించినట్లు వీడియోలో ఉన్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో స్థానికుల్లో భయాందోళన వ్యక్తమవుతోంది. ఘటనపై పోలీసులు దృష్టి సారించి.. వీడియోలో కనిపిస్తున్న యువకులు ఎవరనే దానిపై ఆరా తీస్తున్నారు. వారు మైనర్లేనా? ఈ తరహా ఘటనలకు గతంలోనూ పాల్పడ్డారా? అనే కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు. వరంగల్ నగరంలో ఆకతాయిలు, పోకిరీల దౌర్జన్యాలకు సంబంధించిన ఘటనలు గతంలోనూ వెలుగుచూశాయి. ఇటీవల ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్న కొందరు యువకులను ఓ వ్యక్తి ప్రశ్నించడంతో.. అతడిపై నడిరోడ్డుపై దాడి చేసిన ఘటన కలకలం రేపింది. ఈ ఘటనకు సంబంధించిన సీసీటీవీ దృశ్యాలు వెలుగులోకి రావడంతో పోలీసులు చర్యలు చేపట్టారు. తాజాగా తల్వార్‌తో మైనర్లు హల్‌చల్ చేసిన ఘటన వెలుగులోకి రావడంతో నగరంలో యువత ప్రవర్తనపై మరోసారి చర్చ మొదలైంది. శివనగర్, కరీమాబాద్, శాకరాసికుంట, శంభునిపేట, రంగశాయిపేట తదితర ప్రాంతాల్లో ఆకతాయిల వేధింపులు, హల్‌చల్‌పై పోలీసులు దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. మైనర్ల కదలికలపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పోలీసులు సూచిస్తున్నారు. సరదా, జల్సాల పేరుతో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు. వైరల్ వీడియో ఆధారంగా పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సిర్పూర్-కాగజ్‌నగర్ రైలులో మంటలు

## ఒక్కసారిగా ఆందోళనకు గురైన ప్రయాణికులు

## యాదాద్రి జిల్లా బీబీనగర్ సమీపంలో ఘటన

**హైదారాబాద్, అక్టోబర్ 07 :** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సమీపంలో బుధవారం ఉదయం సిర్పూర్-కాగజ్‌నగర్ వెళుతున్న రైలులో స్వల్ప అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనతో ప్రయాణికులు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. అయితే, రైల్వే సిబ్బంది అప్రమత్తతతో వ్యవహరించడంతో ప్రమాదం తప్పింది. వివరాల్లోకి వెళితే, రైలు బీబీనగర్ స్టేషన్ సమీపానికి చేరుకుంటున్న క్రమంలో, ఒక బోగీ చక్రానికి బ్రేక్ లైనర్‌లు పట్టేయడంతో ఏర్పడిన రాపిడి వల్ల పొగలు, మంటలు చెలరేగాయి. దీనిని వెంటనే గమనించిన కో-పైలట్, లోకో పైలట్‌ను అప్రమత్తంచేయడంతో రైలును బీబీనగర్ రైల్వే స్టేషన్‌లో నిలిపివేశారు. సమాచారం అందుకున్న రైల్వే సిబ్బంది, అగ్నిమాపక దళం హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో ప్రయాణికులెవరికీ ఎటువంటి గాయాలు కాలేదని అధికారులు స్పష్టం చేశారు. అనంతరం సాంకేతిక సిబ్బంది అవసరమైన మరమ్మతులు పూర్తి చేయడంతో రైలు తిరిగి సిర్పూర్-కాగజ్‌నగర్‌కు బయలుదేరింది. దీంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

# దేశవ్యాప్తంగా 'సర్' ప్రకంపనలు

**వరుసగా రెండో రోజూ ఇండి కూటమి ఎంపీల నిరసన**

**సీఈసీ జ్ఞానేశ్ రాజీనామా చేయాల్సిందేనని డిమాండ్**

**ఓ హోటల్‌లో భోజనానికి ఎంపీలకు ఖర్గే ఆహ్వానం**

**లంచ్ తర్వాత బస్సుల్లో జంతర్‌మంతర్‌వైపు కదిలిన నేతలు**

**అడ్డుకున్న పోలీసులు, భారీగా బలగాల మోహరింపు**

**బైఠాయించినరాహుల్ గాంధీ, ఇతర ఎంపీలు**

**రోడ్డుపైనే పడుకొని నిరసన తెలిపిన ప్రియాంక**

**విపక్ష నేతలను ఈడ్చుకెళ్లి, బస్సుల్లో తరలించిన పోలీసులు**

**నరేంద్ర మోదీ, అమిత్ షాలు మా పోరాటాన్ని ఆపలేరు**

**ఎఫ్ఐఆర్‌లు నాకు మెడల్స్ వంటివి: రాహుల్ గాంధీ**

**రాజ్యాంగ పరిరక్షణకు ప్రాణత్యాగానికైనా సిద్ధం: ప్రియాంక**

**నేడు ఢిల్లీలో భారీ నిరసనలకు ఇండి కూటమి ప్రణాళిక**



**న్యూఢిల్లీ :** ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో వరుసగా రెండోరోజైన బుధవారం దేశ రాజధాని ఢిల్లీలో ప్రతిపక్షాలు కదం తొక్కాయి. ఇండియా కూటమి ఎంపీలు, నాయకుల నిరసన, బైఠాయింపు, నినాదాలు, పోలీసుల నిర్బంధం, అరెస్టులతో ఢిల్లీ మళ్లీ దద్దరిల్లింది. లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ రోడ్డుపైనే బైఠాయించి నిరసన తెలిపారు. వారిని, ఇతర నాయకులను పోలీసులు బలవంతంగా బస్సుల్లో తరలించారు. కొన్ని గంటలపాటు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించి రాత్రి 8 గంటల సమయంలో విడిచిపెట్టారు.

మంగళవారం ఎన్నికల సంఘం కార్యాలయ ముట్టడి యత్నం, అరెస్టుల పర్వం అనంతరం బుధవారం కూడా ఇండియా కూటమి ఆందోళనను కొనసాగించింది. అయి-ంతే, ఇది ముందస్తుగా ప్రకటించకుండా ఆకస్మికంగా జరగడం విశేషం. మధ్యాహ్న భోజనానికి సెంట్రల్ ఢిల్లీ జన్‌పథ్‌లోని 'సాగర్ రత్న హోటల్'కు రావాలని ఇండియా కూటమి ఎంపీలను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆహ్వానించారు. లంచ్ మీటింగ్ అనుకొని మధ్యాహ్నం ఒంటి గంటన్నర సమయానికి ఎంపీలు భారీసంఖ్యలో హోటల్ వద్దకు చేరుకున్నారు. తొలుత దీని గురించి తెలియని పోలీసులు.. ఎంపీల చేరికతో అప్రమత్తమయ్యారు. పెద్దఎత్తున బలగాలు హోటల్ వద్దకు చేరుకున్నాయి. ఎంపీలు భోజనం చేసి హోటల్ నుంచి మధ్యాహ్నం 3 గంటల సమయంలో బయటకు రావటం ప్రారంభించారు. ఈలోపే అక్కడికి మూడు బస్సులు వచ్చాయి. రాహుల్, ప్రియాంక సహా ఎంపీలు అందరూ వచ్చి ఆ బస్సుల్లో ఎక్కారు. అక్కడి నుంచి జంతర్ మంతర్ దిశగా బస్సులు బయల్దేరాయి. అక్కడికి వెళ్లి నిరసన తెలపాలన్నది ఎంపీల వ్యూహం. కాంగ్రెస్ నేతలు అమరీందర్‌సింగ్, ఇమ్రాన్ మసూద్, దీపేందర్ హుడా, బీవీ శ్రీనివాస్ తదితర కాంగ్రెస్ నేతలు బస్సులపై ఎక్కి త్రివర్ణ పతాకాలను ప్రదర్శించారు.

### అడ్డుకున్న పోలీసులు

బస్సులను ముందుకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవటం మొదలుపెట్టారు. ఆ మార్గంలో ఉన్న అశోకా రోడ్డు, టాల్‌స్టాయ్ లేన్ తదితర ప్రాంతాలలో పలు అంచెల బారికేడ్లు, పారామిలిటరీ బలగాలను రంగంలోకి దించారు. పోలీసుల ఆంక్షలను దాటుకుంటూనే ఎంపీల బస్సులు శాంగ్రిలా హోటల్ వద్దకు చేరుకున్నాయి. సాగర్ రత్న హోటల్ నుంచి ఇక్కడికి ఉన్న దూరం కిలోమీటరున్నర మాత్రమేగానీ.. అక్కడికి బస్సులు రావటానికి రెండుగంటలకుపైగా సమయం పట్టింది. అక్కడ పోలీసులు అష్టదిగ్బంధం చేశారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జంతర్ మంతర్ వద్ద నిరసనలకు 10 రోజుల ముందే అనుమతి తీసుకోవాలని, సెంట్రల్ విస్టా పరిసరాల్లో ధర్నాలు నిషేధమని పోలీసులు నేతలకు తెలియజేశారు. దీంతో రాహుల్‌గాంధీ నాయకత్వంలో ఎంపీలు, నేతలు, కార్యకర్తలు బస్సులు దిగి.. అక్కడికి ఒక కి.మీ. దూరం ఉన్న జంతర్‌మంతర్ దిశగా నడుచుకుంటూ వెళ్లటానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. పోలీసు అధికారులపై రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగగా.. ప్రియాంక గాంధీ రోడ్డుపైనే పడుకొని నిరసన తెలిపారు. చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని పట్టుకొని నినాదాలు చేశారు. ఆమెకు సంఘీభావంగా పలువురు మహిళా నేతలు కూడా రోడ్డు మీదే కూర్చున్నారు. జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేసేంతవరకూ తమ నిరసన ఆగబోదని, దేశంలోనే అత్యంత పవిత్రమైన రాజ్యాంగాన్ని రక్షించుకునేందుకు చేస్తున్న పోరాటమని రాహుల్‌గాంధీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. తమను మోదీ, అమిత్‌షా ఆపలేరని చెప్పారు. పోలీసులు పలువురు నేతలు, కార్యకర్తలు, ఎంపీలను బలవంతంగా ఈడ్చుకెళ్లి బస్సులు, వ్యాన్లలోకి ఎక్కించారు. రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ సుమారు గంటసేపు రోడ్డుపైనే ఉండి నిరసన తెలిపారు. ప్రతిపక్షాలను సీఈసీ ఎందుకు కలవరో చెప్పాలని డిమాండ్ చేశారు. జ్ఞానేశ్ రాజీనామా చేయాలని నినాదాలు చేశారు. ఈ క్రమంలో తొలుత రాహుల్ గాంధీని పోలీసులు బలవంతంగా మోసుకెళ్లి పోలీస్ వ్యాను ఎక్కించారు. ఆ తర్వాత ప్రియాంక గాంధీని కూడా ఓ బస్సులోకి తరలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు తీవ్రంగా ప్రతిఘటించాయి.

### ప్రాణార్పణకైనా సిద్ధం: ప్రియాంక

పోలీసులు అదుపులోకి తీసుకునే సమయంలో ప్రియాంక గాంధీ గట్టిగా నినాదాలు చేశారు. రాజ్యాంగాన్ని రక్షించుకోవటం కోసం ప్రాణాలు అర్పించటానికైనా తాము సిద్ధమని చెప్పారు. ఎన్నికల కమిషనర్లను కలవాలనుకుంటున్న ఎంపీల పట్ల పోలీసులు దారుణంగా వ్యవహరిస్తున్నారని, ఎంపీలను కొడుతున్నారని ఆరోపించారు. పోలీసులు తనను గోళ్లతో రక్కారని, పలుచోట్ల గాట్లు పడ్డాయని ప్రియాంక తెలిపారు. కాగా, రాహుల్‌గాంధీని తరలిస్తున్న బస్సు టైర్ పంచరు కావటంతో, ఆయనను మరో వాహనంలో పోలీసులు తరలించారు. బస్సు టైర్‌ను పంచర్ చేసింది తమ యోధులైన కార్యకర్తలేనని కాంగ్రెస్ పార్టీ తర్వాత ప్రకటించింది. అదుపులోకి తీసుకున్న నేతలను ఢిల్లీలోని ఛత్రసల్ స్టేడియానికి, బారకంభా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాత్రి 8 గంటల సమయంలో విడుదల చేశారు. ఈ నిరసనల్లో కాంగ్రెస్ ఎంపీలు మల్లు రవి, ఆర్ రఘురాం రెడ్డి, గడ్డం వంశీకృష్ణ పాల్గొన్నారు. కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి బస్సు ఎక్కి నిరసన తెలిపారు. తృణమూల్, సీపీఐ, సీపీఎం, ఆర్జేడీ, ఐయూఎంఎల్ తదితర పార్టీల నేతలు, ఎంపీలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేత, కేరళ ముఖ్యమంత్రి సతీశన్ కూడా పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అకస్మాత్తుగా నిర్ణయించటంతో.. ఎస్పీ, శివసేన(ఉద్ధవ్), ఎన్సీపీ(ఎస్పీ) పార్టీల ఎంపీలు రాలేకపోయారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. కాగా, ఢిల్లీలో జరిగిన నిరసనలపై పోలీసుల ఆంక్షల నేపథ్యంలో అక్టోబరు 7వ తేదీని భారతీయ ప్రజాస్వామ్య చరిత్రలో బ్లాక్ డేగా కాంగ్రెస్ ప్రకటించింది. గురువారం దేశవ్యాప్తంగా భారీ నిరసనలు చేపట్టాలని అన్ని రాష్ట్ర, జిల్లా, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలను ఏఐసీసీ ఆదేశించింది.

### వెనకడుగు వేయబోం: ఖర్గే

అరెస్టులు, పోలీసు కేసులకు భయపడే ప్రసక్తే లేదని మల్లికార్జున ఖర్గే తేల్చిచెప్పారు. 'రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడటానికి రోడ్డెక్కడం, అరెస్టవడం, కేసులు ఎదుర్కోవం.. వీటన్నింటికీ కాంగ్రెస్ పార్టీ, విపక్షాలు సిద్ధంగా ఉన్నాయి' అని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వానికి, ఎన్నికల సంఘానికి మధ్య ఉన్న పొత్తు బట్టబయలైందని ఆరోపించారు. అహంకారంతో అధికారం చెలాయిస్తున్న ప్రభుత్వం ప్రజల సంకల్పం ముందు ఎక్కువ కాలం నిలవదని హెచ్చరించారు. దేశంలో ప్రజాస్వామ్యం కుప్పకూలటాన్ని చూస్తున్నామని, ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీని అరెస్టు చేయటం కేంద్రంలోని ఫాసిస్టు ప్రభుత్వానికి హాబీగా మారిందని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ దుయ్యబట్టారు.

### నేడు మరింత భారీ నిరసనకు ప్రణాళిక!

సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా కోసం ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేయాలని ఇండియా కూటమి నిర్ణయించింది. జంతర్‌మంతర్‌కు వెళ్లకుండా బుధవారం పోలీసుల ఆంక్షలు, అరెస్టుల నేపథ్యంలో.. భవిష్యత్ కార్యాచరణపై సమాలోచన జరిపారు. గురువారం మరింత పెద్ద ఎత్తున నిరసనలు జరపాలని నిర్ణయించారు. దీంట్లో కూటమికి చెందిన ఎంపీలు, నేతలు భారీ సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని పేర్కొన్నారు. కాగా, 15 మందితో కూడిన ప్రతిపక్ష నేతల బృందం రాష్ట్రపతి ముర్మును కలవటానికి అపాయింట్‌మెంట్ కోరామని, 10 మందికి అనుమతి ఇచ్చారని సంబంధిత వర్గాలు తెలిపాయి. రాష్ట్రపతిని కలిసే బృందంలో తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ కూడా ఉంటారని సమాచారం.

# రెపో రేటు 5.50 శాతానికి పెంపు

**25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ**

**ఆగస్టులో ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరిక**

**ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో నిర్ణయం**

**ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం!!**

**'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చు**

**ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి**

**ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడం తప్పదు**

**ఎస్‌బీఐ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్**

**న్యూఢిల్లీ :** ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా మారుతున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచింది. దీంతో రెపో రేటు 5.50 శాతానికి చేరింది. ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా నేతృత్వంలో మూడు రోజుల పాటు జరిగిన ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. రెపో రేటుతో పాటు స్టాండింగ్ డిపాజిట్ ఫెసిలిటీ రేటు 5.25 శాతానికి, మార్జినల్ స్టాండింగ్ ఫెసిలిటీ, బ్యాంక్ రేటు 5.75 శాతానికి చేరాయి. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం ఉందని మల్హోత్రా తెలిపారు. దీంతో పలు ప్రధాన దేశాల కేంద్ర బ్యాంకులు ద్రవ్య విధానాన్ని కఠినతరం చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. భారత్‌లోనూ ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఆగస్టులో వినియోగదారుల ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరింది. జులైలో ఇది 4.45 శాతంగా ఉంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్లను దాటాయి. అంతర్జాతీయంగా బాండ్ ఈల్డ్స్ పెరగడం, క్రూడ్ ధరలు ఎగబాకడం, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు పెరగడంతో రెపో రేటును యథాతథంగా ఉంచే అవకాశం తగ్గిందని ఆర్థిక నిపుణులు తెలిపారు. ఫిబ్రవరి 2023 తర్వాత తొలిసారి రెపో రేటు పెరగొచ్చని నిపుణులు ముందుగానే అంచనా వేశారు. ద్రవ్యోల్బణం దాదాపు 5 శాతానికి చేరుతున్న నేపథ్యంలో రానున్న సమావేశాల్లోనూ కఠిన నిర్ణయాలు ఉండొచ్చని ఎస్‌బీఐ రీసెర్చ్ పేర్కొంది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, మార్కెట్లలో మారుతున్న రిస్కుల నేపథ్యంలో ముందస్తు చర్య తీసుకోవడం మంచిదని ఎస్‌బీఐ రీసెర్చ్ ఆర్థిక నిపుణులు అభిప్రాయపడ్డారు. ఎల్‌నినో ప్రభావం, అక్టోబర్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం కూడా రబీ పంటలపై ప్రభావం చూపే అవకాశం ఉందని వారు తెలిపారు. మరోవైపు రాబోయే డిసెంబర్ ద్రవ్య పరపతి సమీక్షలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) రెపో రేటును ఏకంగా 50 బేసిస్ పాయింట్లు (0.50 శాతం) పెంచే అవకాశం ఉందని ఎస్‌బీఐ రీసెర్చ్ తన తాజా నివేదికలో అంచనా వేసింది. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అనిశ్చితంగా ఉన్న అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఆర్‌బీఐ ఈ 'జంబో హైక్' వైపు మొగ్గు చూపవచ్చని బుధవారం విడుదల చేసిన ఈ నివేదిక పేర్కొంది. వడ్డీ రేట్లను విడతలవారీగా స్వల్పంగా పెంచడం కంటే, ఒకేసారి కఠిన చర్యలు తీసుకోవడమే సమంజసమని ఎస్‌బీఐ గ్రూప్ చీఫ్ ఎకనమిక్ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్ అభిప్రాయపడ్డారు. డిసెంబర్ నాటికి రెపో రేటును 6 శాతానికి చేర్చడమే సరైన మార్గమని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ (ఎంపీసీ) సమావేశంలో



రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు పెంచి, 5.50 శాతానికి చేర్చిన సంగతి విదితమే. ఆర్‌బీఐ తన వైఖరిని మార్చుకుందని ఎస్‌బీఐ రీసెర్చ్ విశ్లేషించింది. గతంలో పరిస్థితులను కేవలం పరిశీలిస్తున్నట్లు పేర్కొన్న ఆర్‌బీఐ, అక్టోబర్ పాలసీలో మాత్రం ద్రవ్యోల్బణం కట్టడిపై తన కఠిన వైఖరిని స్పష్టంగా ప్రదర్శించిందని తెలిపింది. వృద్ధి, ద్రవ్యోల్బణం అంచనాలను కూడా ఆర్‌బీఐ సవరించింది. 2027 ఆర్థిక సంవత్సరానికి జీడీపీ వృద్ధి అంచనాను 7.1 శాతానికి, సీపీఐ ద్రవ్యోల్బణం అంచనాను 5.20 శాతానికి పెంచింది. కాగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో జీడీపీ వృద్ధి 7.5 శాతానికి చేరవచ్చని ఎస్‌బీఐ అంచనా వేస్తోంది. చారిత్రక పరిణామాలను పరిశీలిస్తే, ద్రవ్యోల్బణం తీవ్రతకు అనుగుణంగానే ఆర్‌బీఐ రెపో రేటు పెంపు ఉంటుందని నివేదిక గుర్తుచేసింది. ప్రస్తుత అంచనాల ప్రకారం, 2026 నవంబర్ నాటికి ద్రవ్యోల్బణం 6.8 శాతానికి చేరితే, రెపో రేటును 6 శాతం వరకు పెంచే అవకాశం ఉందని నివేదిక వెల్లడించింది.

# నాపై దేశ ప్రజలకే ఎక్కువ హక్కు ఉంది

**కోట్లాది మంది విశ్వాసమే నా అతిపెద్ద బలం**

**దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి**

**విఘ్నహర్త ఆశీస్సులతో దేశం ప్రగతిపథంలో సాగాలి**

**25 ఏళ్ల ప్రస్థానంపై ప్రధాని నరేంద్ర మోదీ**

**న్యూఢిల్లీ :** సీఎం, పీఎంగా 25 ఏళ్ల అధికార ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రధాని మోదీ తన రాజకీయ జీవితం, వ్యక్తిగత అనుభవాలు పంచుకున్నారు. ఈ సందర్భంగా బుధవారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ, తన జీవితంలోని ప్రతి క్షణం, ప్రతి సంఘటన తనకు ఎన్నో విలువైన పాఠాలు నేర్పించాయని తెలిపారు. సాధించిన ప్రతి విజయం తనను మరింత ఉన్నత లక్ష్యాల వైపు నడిపించిందని అన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు. ప్రధాని మోదీ మాట్లాడుతూ, "దేశం నాకు ఎంతో ఇచ్చింది, కాబట్టి దేశం పట్ల నా బాధ్యత చాలా ఎక్కువ ఉంది. నాపై ప్రజలకే అత్యధిక హక్కు ఉంది. ఈ 25 ఏళ్ల అనుభవమే నా గొప్ప ఆస్తి. ఈ ఆస్తి మోదీకి కాదు, దేశానికి చెందుతుంది. మాతృభూమిలోని ప్రతి బిడ్డకు దానిపై హక్కు ఉంది" అని అన్నారు. బాధ్యతలను ఒక లక్ష్యంగా మార్చుకున్నామని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. కార్యాచరణే తన మతమని, భగవద్గీత బోధించిన 'కర్మణ్యే వాధికారస్తే' మార్గంలోనే నడుస్తున్నానని చెప్పారు. తాను ఎప్పుడూ కీర్తి ప్రతిష్టల గురించి పట్టించుకోలేదని, కేవలం దేశం కోసం పని చేయడమే తన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పాతికేళ్ల పాటు ప్రభుత్వం అధినేతగా కొనసాగుతానని తాను అసలు ఊహించలేదని, తన కెరీర్ ఇలా సాగుతుందని అసలు ఊహించలేదు అన్నారు. "దేశం నాకు చాలా ఇచ్చింది. అందుకే దేశం పట్ల నా బాధ్యత అందరికంటే ఎక్కువగా ఉ ంటుంది. భారత్‌లోని ప్రతి పౌరుడికీ నాపై అత్యంత హక్కు ఉందని నేను హృదయపూర్వకంగా నమ్ముతున్నాను" అన్నారు. ప్రధానమంత్రి మాట్లాడుతూ, "నేను దేశప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నాను. 7 అక్టోబర్ 2001న గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినప్పుడు, ఎప్పటికైనా ఈ ఘట్టం వస్తుందని అనుకోలేదు. ఈరోజు ప్రభుత్వ అధినేతగా నిరంతరం సేవ చేస్తూ నేను 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్నాను. ఇది ప్రజల నిరంతర ఆశీర్వాదాల ఫలితం. బీజేపీ, ఎన్డీఏ, ప్రజాస్వామ్యం పట్ల గౌరవం ఉ న్న రాజకీయ సహచరులందరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. నేను దేశ ప్రజల పాదాలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను" అన్నారు.

## మోదీ ప్రస్థానంపై ముస్లిం జమాత్ అధ్యక్షుడి ప్రశంసలు

**న్యూఢిల్లీ :** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎటువంటి వివక్ష లేకుండా సమాజంలోని అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుస్తున్నాయని అఖిల భారత ముస్లిం జమాత్ అధ్యక్షుడు మౌలానా ముఫ్తీ షహబుద్దీన్ రజ్వీ బరేల్వీ కొనియాడారు. పరిపాలనా రంగంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న ప్రధాని మోదీకి ఆయన అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు దేశంలోని ముస్లింలకు కూడా సమర్థవంతంగా అందుతున్నాయని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. 25 ఏళ్ల సుదీర్ఘ పాలనా ప్రస్థానం దేశం పట్ల ఆయనకున్న అంకితభావానికి, దృఢ సంకల్పానికి నిదర్శనమని, ఇది అందరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

## రసాయన శాస్త్రంలో హెన్రీ కాగన్, కెన్సో సోయికి నోబెల్

**న్యూఢిల్లీ :** వైద్యశాస్త్రంలో చేసిన సేవలకుగానూ 2026 సంవత్సరానికి నోబెల్ బహుమతి ముగ్గురు శాస్త్రవేత్తలను వరించింది. సైంటిస్టులు కార్ల్ డిస్సెరోత్, పీటర్ హెగెమాన్, జార్జ్ నాగెల్‌లకు అత్యున్నత పురస్కారం నోబెల్ లభించింది. కాంతి– నియంత్రిత అయాన్ ఛానెల్స్, ఆప్టోజెనెటిక్స్ పై వారి ఆవిష్కరణలకు ఈ అవార్డు అందుకుంటున్నారు. సజీవ మెదడులోని నాడుల కణాలు (న్యూరాన్లు) మన జ్ఞాపకాలను, భావోద్వేగాలను, ప్రవర్తనను ఎలా ప్రభావితం చేస్తాయో చూపించడం వీరు చేసిన ప్రయోగం ద్వారా సాధ్యమైంది. పీటర్ హెగెమాన్, జార్జ్ నాగెల్ ఒక ఏకకణ నాచు (శైవలం)లో ఛానెల్ రోడాప్సిన్ అనే అద్భుతమైన ప్రోటీన్ ఉన్నట్లు కనుగొన్నారు. కార్ల్ డిస్సెరోత్ ఈ ప్రోటీన్‌ను నరాల కణాల కోసం కాంతితో నియంత్రించగలిగే ఒక 'స్విచ్' విధానం తీసుకొచ్చారు. ప్రముఖ శాస్త్రవేత్త జార్జ్ నాగెల్ 1953లో జన్మించారు. ఆయన 1988లో జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్ యూనివర్సిటీ నుంచి పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. జార్జ్ నాగెల్ ప్రస్తుతం యూనివర్సిటీ ఆఫ్ వుర్జ్‌బర్గ్ (జర్మనీ) మాలిక్యులర్ ప్లాంట్ ఫిజియాలజీ విభాగంలో ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్నారు. ఈ పురస్కారానికి ఎంపికైన పరిశోధనను ఆయన జర్మనీలోని 'మాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ ఫర్ బయోఫిజిక్స్'లో చేసి చూపించారు. వైద్యశాస్త్రంలో నోబెల్ బహుమతికి ఎంపికైన పీటర్ హెగెమాన్ 1984లో జర్మనీకి చెందిన మాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ ఫర్ బయోకెమిస్ట్రీ విభాగం నుంచి పీహెచ్‌డీ పూర్తి చేశారు. జర్మనీలోని హంబోల్ట్ యూనివర్సిటీ ఆఫ్ బెర్లిన్‌లో 'హర్టీ సీనియర్ ప్రొఫెసర్ ఆఫ్ న్యూరోసైన్స్'గా పీటర్ హెగెమాన్ చేస్తున్నారు. ఈ అత్యున్నత పురస్కారానికి ఎంపికైన పరిశోధనను ఆయన జర్మనీలోని మాక్స్ ప్లాంక్ ఇన్స్టిట్యూట్ ఫర్ బయోకెమిస్ట్రీ లో చేసి నిరూపించారు. నోబెల్ బహుమతి విజేతలకు అందించే మొత్తం నగదు బహుమతి 1.2 కోట్ల స్వీడిష్ క్రోనర్ (దాదాపు 11 లక్షల 96 వేల డాలర్లు). ఒకరు విజేతగా నిలిస్తే వారికే మొత్తం నగదు లభిస్తుంది. ముగ్గురు విజేతలు కనుక ఈ మొత్తాన్ని ఆ ఏడాది విజేతలకు సమానంగా పంచుతారు. నోబెల్ అసెంబ్లీ 1977 ఏడాదిలో స్థాపించారు. వైద్య రంగంలో నోబెల్ బహుమతిని అందజేసే కరోలిన్స్కా ఇన్స్టిట్యూట్‌కు ఇది ప్రధాన సంస్థ. స్టాక్‌హోంలోని కరోలిన్స్కా ఇన్స్టిట్యూట్‌లో నోబెల్ బహుమతి ప్రకటన చేస్తారు. ఈ ప్రకటనతో 2026 ఏడాదికిగానూ నోబెల్ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఇతర రంగాలలో సైతం నోబెల్ విజేతలను ప్రకటిస్తారు.

## ఓపెన్‌ఏఐ, ఆంథ్రోపిక్‌లో చైనా గూఢచారులు..

**మాజీ పరిశోధకుడి సంచలన ఆరోపణలు**

**న్యూఢిల్లీ :** అమెరికా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో సంచలన ఆరోపణలు తెరపైకి వచ్చాయి. చైనాకు చెందిన గూఢచారులు ఇప్పటికే అమెరికా ప్రముఖ ఏఐ సంస్థలు ఓపెన్‌ఏఐ, ఆంథ్రోపిక్‌లోకి చొరబడ్డారని మాజీ పరిశోధకుడు జాకబ్ కాక్సన్ ఆరోపించారు. ఈ విషయం 90 శాతం నిజమని తాను నమ్ముతున్నట్లు చెప్పారు. అమెరికన్ వ్యాపారవేత్త ప్యాట్రిక్ బెట్-డేవిడ్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో కాక్సన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ విషయంపై ఎంత నమ్మకం ఉందని అడగ్గా.. "90 శాతం నమ్మకంగా ఉన్నాను" అని స్పష్టం చేశారు. కాక్సన్ గతంలో ఓపెన్‌ఏఐ, ఆ తర్వాత ఆంథ్రోపిక్‌లో పరిశోధకుడిగా పనిచేశారు. ఏఐ అభివృద్ధి అత్యంత వేగంగా సాగడం మానవాళి భవిష్యత్తుకే ముప్పుగా మారొచ్చంటూ ఇటీవల ఆందోళన వ్యక్తం చేసి ఆంథ్రోపిక్‌కు రాజీనామా చేశారు. అమెరికా ఏఐ సంస్థల్లో చైనాకు అనుకూలమైన వ్యక్తులకు అంతర్గత సమాచారం అందుబాటులో ఉంటే.. కీలక మోడళ్లను రహస్యంగా బయటకు తరలించే అవకాశం ఉందని కాక్సన్ హెచ్చరించారు. అమెరికా సాంకేతిక ఆధిక్యాన్ని చైనా ఎప్పుడైనా దెబ్బతీయగలదని పేర్కొన్నారు. అమెరికా ఏఐ రంగంలో విదేశీ గూఢచర్యంపై ఆందోళనలు ఇప్పటికే ఉన్నాయి. చైనా సంస్థలు అమెరికా అభివృద్ధి చేసిన ఏఐ మోడళ్లను 'డిస్టిలేషన్' పద్ధతిలో అనుకరిస్తున్నాయనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఇందులో పెద్ద ఏఐ మోడల్‌ను 'టీచర్'గా ఉపయోగించి చిన్న మోడల్‌కు శిక్షణ ఇస్తారు. అమెరికా రక్షణ సంస్థల్లో విదేశీ ఉద్యోగులపై కఠినమైన భద్రతా తనిఖీలు ఉంటాయని కాక్సన్ చెప్పారు. కానీ సిలికాన్ వ్యాలీలోని ఏఐ సంస్థల్లో ఇలాంటి తనిఖీలు తక్కువగా ఉన్నాయని ఆరోపించారు. ఉద్యోగుల నియామకంలో రక్షణ రంగ స్థాయి భద్రతా నిబంధనలు తీసుకురావాలని సూచించారు. అమెరికా–చైనా మధ్య ఏఐ పోటీ మరింత వేడెక్కుతోంది. సెప్టెంబరులో చైనాకు చెందిన 10 ప్రముఖ ఏఐ సంస్థలు 16 మోడళ్లను విడుదల చేసినట్లు నిక్కీ లెక్కలు చెబుతున్నాయి. అదే సమయంలో అమెరికా ప్రముఖ ఏఐ సంస్థలు 10–12 కొత్త మోడళ్లు, వేరియంట్లు, ప్రత్యేక రీజనింగ్ మోడళ్లను విడుదల చేశాయి.

మానేరు జనత
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
గురువారం 8 అక్టోబర్ 2026


# శ్రేయస్‌కు కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంక్

**టాప్-10లో నలుగురు భారత బ్యాటర్లు**

**వెస్టిండీస్‌పై సెంచరీతో టీ20 ర్యాంకింగ్స్‌లో 7వ స్థానానికి శ్రేయస్**

**టీ20 టాప్-10లో ఇషాన్, అభిషేక్, శ్రేయస్, తిలక్ వర్మ**

**డబుల్ సెంచరీతో వన్డేల్లో అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్న శుభ్‌మన్ గిల్**

**వన్డే బ్యాటింగ్ టాప్-10లోకి తిరిగి ప్రవేశించిన కేఎల్ రాహుల్**




ఐసీసీ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత ఆటగాళ్లు సత్తా చాటారు. టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ తన కెరీర్‌లోనే అత్యుత్తమ ర్యాంకును అందుకోగా, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో లక్నో వేదికగా జరిగిన మ్యాచ్‌లో అద్భుత శతకం సాధించిన శ్రేయస్ అయ్యర్, టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో ఏకంగా 18 స్థానాలు ఎగబాకి 7వ స్థానంలో నిలిచాడు. నిన్న జరిగిన ఆ మ్యాచ్‌లో శ్రేయస్ కేవలం 43 బంతుల్లో 10 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 102 పరుగులు చేసి జట్టుకు 8 వికెట్ల తేడాతో ఘన విజయాన్ని అందించాడు. ఈ ప్రదర్శనతో అతను టీ20ల్లో భారత్ తరఫున మూడో అత్యుత్తమ ర్యాంకు బ్యాటర్‌గా నిలిచాడు. తాజా ర్యాంకింగ్స్‌లో ఇషాన్ కిషన్ (1), అభిషేక్ శర్మ (2) తొలి రెండు స్థానాల్లో ఉండగా.. తిలక్ వర్మ 10వ స్థానంలో ఉన్నాడు. దీంతో టీ20 బ్యాటింగ్ టాప్-10లో నలుగురు భారత ఆటగాళ్లు చోటు దక్కించుకోవడం విశేషం.

### అగ్రస్థానంలో గిల్ పదిలం

మరోవైపు వన్డే ఫార్మాట్‌లో భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన అగ్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకున్నాడు. వెస్టిండీస్‌తో గువాహటిలో జరిగిన రెండో వన్డేలో అజేయంగా 223 పరుగులు చేసిన గిల్, తన కెరీర్‌లోనే అత్యధికంగా 841 రేటింగ్ పాయింట్లను అందుకున్నాడు. విజయవంతమైన వన్డే ఛేదనలో ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరు కావడం గమనార్హం. ఇదే జాబితాలో మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఒక స్థానం దిగజారి మూడో ర్యాంకుకు పడిపోయాడు. అదే సిరీస్‌లో అజేయ శతకం (129) బాదిన వికెట్ కీపర్ బ్యాటర్ కేఎల్ రాహుల్ తిరిగి టాప్-10లోకి ప్రవేశించాడు.

### మళ్లీ నం.01 స్థానానికి రషీద్ ఖాన్

బౌలింగ్ విభాగంలో ఆఫ్ఘనిస్థాన్ లెగ్ స్పిన్నర్ రషీద్ ఖాన్ మళ్లీ అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. పాకిస్థాన్ బౌలర్ అబ్రార్ అహ్మద్‌ను వెనక్కి నెట్టి రషీద్ 8వ సారి నంబర్ 1 ర్యాంకును అందుకున్నాడు. టీ20 చరిత్రలో మరే బౌలర్ కన్నా ఎక్కువ కాలం నం.01గా నిలిచిన బౌలర్‌గా రషీద్ రికార్డు సృష్టించాడు. భారత స్పిన్ ఆల్-రౌండర్ అక్షర్ పటేల్ గత మూడు మ్యాచ్‌ల్లో నిలకడగా రాణించి 16 స్థానాలు మెరుగుపరచుకుని 7వ ర్యాంకుకు చేరుకున్నాడు. ఇతర ఆటగాళ్లలో వెస్టిండీస్ వన్డే కెప్టెన్ షాయ్ హోప్ (6వ ర్యాంక్), విండీస్ ఫాస్ట్ బౌలర్ జేడెన్ సీల్స్ (10వ ర్యాంక్) వన్డేల్లో టాప్-10లోకి వచ్చారు. వెస్టిండీస్‌కే చెందిన అమీర్ జంగూ 55 స్థానాలు ఎగబాకి 55వ ర్యాంకు సాధించాడు. ఆసియా క్రీడల్లో రాణించిన పాకిస్థాన్ ఆటగాడు హసన్ నవాజ్ 62 స్థానాలు మెరుగుపరుచుకుని 48వ ర్యాంకులో నిలిచాడు.



# చరిత్ర మిమ్మల్ని గుర్తుంచుకుంటుంది

## అగార్కర్‌కు గంభీర్ ఎమోషనల్ మెసేజ్

టీమిండియా మాజీ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్‌కు భారత క్రికెట్ జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ ఘనంగా వీడ్కోలు పలికాడు. అగార్కర్ హయాంలో భారత జట్టు మూడు ఐసీసీ ట్రోఫీలు గెలవడాన్ని గుర్తు చేసుకున్న గంభీర్.. భవిష్యత్తులో చరిత్ర అతడిని మరింత గొప్పగా గుర్తుంచుకుంటుందని పేర్కొన్నాడు. "అజిత్ భాయ్.. మీతో కలిసి పనిచేయడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా. మీ హయాంలో సాధించిన మూడు ఐసీసీ ట్రోఫీలే మీ నమ్మకానికి నిదర్శనం. ఎప్పుడూ జట్టు ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారు. చరిత్ర మిమ్మల్ని మరింత గొప్పగా గుర్తుంచుకుంటుంది. ధన్యవాదాలు. మీ భవిష్యత్తుకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని గంభీర్ 'ఎక్స్'లో పోస్టు చేశాడు. 2023 జులైలో అగార్కర్ చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతడి హయాంలో భారత్ 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ఆ తర్వాత 2024 టీ20 ప్రపంచకప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2026 టీ20 ప్రపంచకప్ సాధించింది. వెస్టిండీస్‌తో జరుగుతున్న పరిమిత ఓవర్ల సిరీస్‌కు జట్లను ఎంపిక చేయడం అగార్కర్ చేపట్టిన చివరి బాధ్యతగా నిలిచింది. అగార్కర్ పదవీకాలం మంగళవారంతో అధికారికంగా ముగిసింది. ఖాళీ అయిన సెలెక్టర్ స్థానాన్ని భర్తీ చేసేందుకు బీసీసీఐ దరఖాస్తులను ఆహ్వానించింది. ప్రస్తుతం మాజీ భారత స్పిన్నర్ ప్రజ్ఞాన్ ఓజా తాత్కాలిక చీఫ్ సెలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టాడు. న్యూజిలాండ్‌తో ఐదు టీ20లు, భారత్-ఏ జట్టుకు సంబంధించిన మూడు మ్యాచ్‌ల కోసం జట్ల ఎంపికలో అతడు పాల్గొన్నాడు. సెలెక్షన్ ప్యానెల్‌లో ఓజాతో పాటు శివసుందర్ దాస్, అజయ్ రాత్రా, ఆర్పీ సింగ్ ఉన్నారు. కొత్త సెలెక్టర్ కోసం అక్టోబర్ 14 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అభ్యర్థి కనీసం ఏడు టెస్టులు లేదా 30 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లు ఆడి ఉండాలి. మరో నిబంధన ప్రకారం ఐదు సంవత్సరాల క్రితమే అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికి ఉండాలి.

# నా పని పరుగులు చేయడమే

## ఇక సెలక్షన్ గురించి ఆలోచించను: ఇషాన్ కిషన్



టీమిండియాకు దూరమైన కాలం తనలోని లోపాలను తెలుసుకునేలా చేసిందని వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ చెప్పాడు. చేసిన కొన్ని తప్పుల పరిణామాలను అర్థం చేసుకుని.. ఫిట్‌నెస్, బ్యాటింగ్‌పై దృష్టి పెట్టానని తెలిపాడు. దేశవాళీ క్రికెట్‌లో ఓపికగా ఆడి తనను తాను నిరూపించుకున్నానని పేర్కొన్నాడు. వెస్టిండీస్‌తో లక్నో వేదికగా జరిగిన తొలి టీ20లో భారత్ విజయం సాధించిన తర్వాత ఇషాన్ తన పునరాగమనంపై మాట్లాడాడు.

### తప్పుల నుంచి పాఠాలు

అంతర్జాతీయ జట్టుకు దూరమైన సమయంలో తన తప్పులను సరిదిద్దుకోవడంపైనే దృష్టి పెట్టినట్లు ఇషాన్ తెలిపాడు. ఫిట్‌నెస్‌ను మెరుగుపరుచుకోవడంతో పాటు బ్యాటింగ్‌పైనా వర్క్ చేశానని చెప్పాడు. దేశవాళీ క్రికెట్‌లో నిలకడగా పరుగులు చేస్తే మళ్లీ జట్టులోకి వచ్చే అవకాశం తప్పకుండా వస్తుందని నమ్మానన్నాడు. "జట్టులో నుంచి తప్పించినప్పుడు నేను చేసిన కొన్ని తప్పుల పరిణామాలను అర్థం చేసుకున్నా. అందుకే ఫిట్‌నెస్, బ్యాటింగ్‌పై వర్క్ చేశా. ఓపికగా ఉండి దేశవాళీ క్రికెట్‌లో బాగా ఆడటంపై దృష్టి పెట్టా. అక్కడ నిలకడగా రాణిస్తే అవకాశం వస్తుందని తెలుసు. నా కష్టంతోనే మళ్లీ జాతీయ జట్టులోకి వచ్చా" అని ఇషాన్ చెప్పాడు.

### ఇక సెలక్షన్ గురించి ఆలోచించను..

మళ్లీ జట్టులోకి వచ్చిన తర్వాత తనను తిరిగి తప్పిస్తారేమోనన్న ఆలోచనతో ఒత్తిడికి గురికావడం లేదని ఇషాన్ స్పష్టం చేశాడు. తన చేతుల్లో ఉన్న విషయాలపైనే దృష్టి పెడుతున్నానని చెప్పాడు. "మళ్లీ జట్టులోకి వచ్చిన తర్వాత.. తిరిగి నన్ను తప్పిస్తే ఏం జరుగుతుందో అని ఆలోచించను. క్రికెట్‌ను ఆస్వాదించడం, జట్టు విజయానికి నా వంతు సహకారం అందించడమే ముఖ్యం. నా పని పరుగులు చేయడం. నేను పరుగులు చేస్తే మిగతావన్నీ వాటంతట అవే చూసుకుంటాయి" అని తెలిపాడు.

# భారత డ్రెస్సింగ్ రూమ్‌లో విభేదాలు..

## హర్మన్ కెప్టెన్సీ వదులుకోవడానికి కారణమిదేనా..?



భారత మహిళల క్రికెట్ జట్టులో ఒక ముఖ్యమైన అధ్యాయం ముగిసింది. సుదీర్ఘకాలంగా జట్టుకు నాయకత్వం వహించిన హర్మన్‌ప్రీత్ కౌర్ (37) అన్ని ఫార్మాట్ల కెప్టెన్సీ నుంచి తప్పుకుంది. ఆమె స్థానంలో స్టార్ ఓపెనర్, జట్టులో అత్యుత్తమ బ్యాటర్‌గా పేరున్న స్మృతి మంధాన (30)ను కొత్త కెప్టెన్‌గా నియమిస్తున్నట్టు బీసీసీఐ ప్రకటించింది. ఇటీవల జపాన్‌లో జరిగిన ఆసియా క్రీడల్లో భారత జట్టు వరుసగా రెండోసారి స్వర్ణ పతకం గెలిచిన తర్వాత హర్మన్‌ప్రీత్ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. గువాహటిలో బీసీసీఐ కార్యదర్శి దేవాజిత్ సైకియా నేతృత్వంలో జరిగిన సమీక్షా సమావేశం తర్వాత హర్మన్‌ప్రీత్ తన రాజీనామాను ప్రకటించింది. కెప్టెన్సీ మార్పు అనివార్యమని ఈ సమావేశంలో ఆమెకు స్పష్టం చేయడంతో, హర్మన్‌ప్రీత్ స్వయంగా తప్పుకోవాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. 2016 నుంచి జట్టును నడిపిస్తున్న ఆమె, ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించింది. 2013లో అరంగేట్రం చేసిన స్మృతి మంధాన, తన సొగసైన బ్యాటింగ్‌తో ప్రపంచంలోని మేటి క్రీడాకారిణుల్లో ఒకరిగా ఎదిగింది. అంతర్జాతీయ క్రికెట్‌లో 10,000 పరుగులకు పైగా సాధించిన ఆమె, హర్మన్ తర్వాత కెప్టెన్సీకి సహజమైన ఎంపికగా నిలిచింది. అయితే, ఈ పదవి ఆమెకు కాస్త ఆలస్యంగా దక్కిందనే వాదన బలంగా వినిపిస్తోంది. గత ఏడాది స్వదేశంలో వన్డే ప్రపంచకప్ గెలిచిన తర్వాత కూడా సెలక్టర్లు నాయకత్వ మార్పుపై దృష్టి పెట్టకపోవడంతో మంధాన అసహనానికి గురైనట్టు వార్తలొచ్చాయి. ఇటీవలి ఇంటర్వ్యూలలో కెప్టెన్సీకి తాను సిద్ధంగా ఉన్నానని, భారత్ మరింత పెద్ద టోర్నీలు గెలవాలని ఆమె వ్యాఖ్యానించింది. ఈ నాయకత్వ మార్పు వెనుక జట్టులోని అంతర్గత పరిణామాలు కూడా ఉన్నాయని తెలుస్తోంది. కొంతకాలంగా హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన మధ్య సత్సంబంధాలు లేవని, ఇద్దరి మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్నాయని ఓ జట్టు సభ్యుడు వెల్లడించారు. ఈ పరిణామం డ్రెస్సింగ్ రూమ్‌లో అసౌకర్య వాతావరణానికి దారితీసిందని సమాచారం. భారత మహిళల క్రికెట్‌లో నాయకత్వ మార్పు వివాదాస్పదం కావడం ఇది తొలిసారి కాదు. 2022లో మిథాలీ రాజ్ నుంచి హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీ స్వీకరించిన సమయంలోనూ ఇలాంటి పరిస్థితులే తలెత్తాయి. మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. "రెండు, మూడేళ్ల క్రితమే మంధానకు వన్డే కెప్టెన్సీ ఇస్తారని భావించాను" అని ఆమె గతంలో వ్యాఖ్యానించింది. ఇప్పుడు హర్మన్‌ప్రీత్ మరో రెండు, మూడేళ్లు ఆటలో కొనసాగాలని భావిస్తున్న నేపథ్యంలో, కొత్త కెప్టెన్ మంధానతో కలిసి ఆమె ఎలా పనిచేస్తారనేది ఆసక్తికరంగా మారింది. కేవలం బ్యాటర్‌గా జట్టులో కొనసాగనున్న హర్మన్‌పై అంచనాలు మరింత పెరగనున్నాయి. జట్టులో స్థానం నిలబెట్టుకోవాలంటే ఆమె తన ఆటతీరును గణనీయంగా మెరుగుపరుచుకోవాల్సి ఉంటుంది.

# 2027 వరల్డ్‌కప్ తర్వాత కోహ్లీ రిటైర్ అవ్వడా?

## ఇంగ్లండ్ మాజీ స్టార్ సంచలన కామెంట్స్



టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై ఇంగ్లండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 2027 వన్డే వరల్డ్‌కప్ తనకు చివరిదని కోహ్లీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఆ టోర్నీ తర్వాత కూడా కోహ్లీ క్రికెట్‌కు వీడ్కోలు చెప్పకపోవచ్చని పనేసర్ అభిప్రాయపడ్డాడు. ఇటీవల వన్డేల్లో కోహ్లీ 15 వేల పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఈ సందర్భంగా కోహ్లీ ఆటపై పనేసర్ ప్రశంసలు కురిపించాడు. అతడిలో ఆటపై ఆకలి, దూకుడు, ఫిట్‌నెస్‌పై శ్రద్ధ తనను ఆకట్టుకుంటున్నాయని చెప్పాడు. కోహ్లీ శిక్షణ చూస్తే తాను కూడా జిమ్‌కు వెళ్లాలనిపిస్తుందని పేర్కొన్నాడు. "విరాట్‌లో ఇప్పటికీ పరుగులు చేయాలనే ఆకలి చాలా ఉంది. ప్రతి మ్యాచ్‌ను ఎంతో తీవ్రతతో ఆడతాడు. ఫిట్‌నెస్‌కు ఎంతో ప్రాధాన్యం ఇస్తాడు. చుట్టూ ఉన్న వారిని కూడా ప్రోత్సహిస్తాడు. 10-15 మ్యాచ్‌లే మిగిలి ఉన్నాయని భావిస్తే ప్రతి మ్యాచ్‌ను ప్రత్యేకంగా చూస్తాం. కోహ్లీ కూడా ప్రస్తుతం అదే మైండ్‌సెట్‌తో ఆడుతున్నాడు. ప్రతి బంతికి తన వంద శాతం ఇస్తున్నాడు. అందుకే వరల్డ్‌కప్ తర్వాత అతడు రిటైర్ అవుతాడని నాకు అనిపించడం లేదు. అతడి నుంచి ఇంకా చాలా క్రికెట్ చూడొచ్చు" అని పనేసర్ చెప్పాడు. మరోవైపు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మపైనా పనేసర్ కీలక వ్యాఖ్యలు చేశాడు. రోహిత్ గొప్ప ఆటగాడని, అతడికి ప్రపంచకప్ జట్టులో అవకాశం ఇవ్వాలని అన్నాడు. రోహిత్ క్రీజులో కుదురుకుంటే విధ్వంసకరంగా బ్యాటింగ్ చేయగలడని పేర్కొన్నాడు. "రోహిత్ అద్భుతమైన ఆటగాడు. అతడు ఫామ్‌లోకి వస్తే బ్యాటింగ్‌తో ప్రత్యర్థులను చిత్తు చేయగలడు. భారత్‌కు అడి లాంటి నాణ్యమైన ఆటగాడు అవసరం" అని పనేసర్ చెప్పాడు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలి

**మంత్రి పొంగులేటి చొరవ తీసుకోవాలి**

**జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం జేఏసీ ఏర్పాటు**

**ఏఐపై ప్రతి జర్నలిస్టు పట్టు సాధించాలి: డబ్ల్యూజేఐ రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్**




జనతా న్యూస్, ఖమ్మం: రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలపై చర్చించి పరిష్కారానికి చర్యలు తీసుకునేందుకు అన్ని జర్నలిస్టు సంఘాలతో కలిసి హైదరాబాద్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు రాణా ప్రతాప్ (రజ్జు భయ్యా) ప్రభుత్వాన్ని కోరారు. ఇందుకు రాష్ట్ర పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బుధవారం ఖమ్మంలోని టీటీడీసీ భవనంలో డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కన్వీనర్ గంటెల ఆనంద్ అధ్యక్షతన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల యూనియన్ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాణా ప్రతాప్ మాట్లాడుతూ జర్నలిస్టులకు అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేయడంతో పాటు వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో యూనియన్లతో సమీక్షలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని గుర్తు చేశారు. అదే విధంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని జర్నలిస్టు సంఘాలను కలుపుకొని జేఏసీ ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా పోరాడనున్నట్లు తెలిపారు. జర్నలిస్టులకు చట్టబద్ధంగా దక్కాల్సిన వేతనాలు, సంక్షేమ పథకాలు, అక్రిడిటేషన్లు, ఆరోగ్య కార్డులు, ఇంటి స్థలాలు, ఇతర హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు. వేలాది మంది జర్నలిస్టులు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు న్యాయంగా దక్కాల్సిన వేతనాలు, సౌకర్యాల కోసం యాజమాన్యాలపై కూడా పోరాడతామని స్పష్టం చేశారు.

## డెస్క్ జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

డెస్క్ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా తమ సంఘం ప్రత్యేక దృష్టి సారిస్తుందని రాణా ప్రతాప్ తెలిపారు. ప్రభుత్వ పరంగా జర్నలిస్టులకు అందాల్సిన సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేయించేందుకు కృషి చేస్తామన్నారు. జర్నలిజం రంగంలో సాంకేతిక మార్పులు వేగంగా జరుగుతున్న నేపథ్యంలో జర్నలిస్టులు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని సూచించారు. ముఖ్యంగా లికృత్రిమ మేధస్సు (ఏఐ)లిపై ప్రతి జర్నలిస్టు అవగాహన పెంచుకోవాలని కోరారు. ఏఐ సాయంతో వార్తల తయారీ, వార్తా రచనలో సాంకేతికతను వినియోగించుకునే విధానాలను ఆయన వివరించారు.

## సంఘాన్ని మరింత విస్తరించాలి: ఎన్.ఎస్.రావు

డబ్ల్యూజేఐ రాష్ట్ర కార్యదర్శి నారా సుబ్రమణ్యేశ్వరరావు (ఎన్.ఎస్.రావు) మాట్లాడుతూ రానున్న ఒకటి, రెండు నెలల్లో యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని, సభ్యత్వ నమోదును పెంచాలని కోరారు. స్థానిక జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు పోరాటాలు నిర్వహించాలని సూచించారు. ప్రతి జిల్లాలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ డబ్ల్యూజేఐ జిల్లా కన్వీనర్ హెచ్. రామకృష్ణారెడ్డి, టీజేఏ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షుడు మణికుమార్, డబ్ల్యూజేఐ ఖమ్మం జిల్లా కో-కన్వీనర్లు ఎం.ఏ. అన్సార్ పాషా, ఎన్. రామకృష్ణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కో-కన్వీనర్ కోలే దామోదర్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కె. కళ్యాణ్ చక్రవర్తితో పాటు జాబిశెట్టి కుటుంబరావు, గోగుల నారాయణరావు, కట్టెకోల చిన్న నరసయ్య, మోడెపల్లి కిరణ్, ఏనిగండ్ల శ్రీనివాస్, నల్లా జగన్‌రెడ్డి, జానీ, వేర్పుల సాగర్, పొనకంటి ఉపేందర్, బొడ్డుపల్లి రవీందర్, పసుపులేటి ఉపేందర్, వుల్లోజి హరీష్, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్రాల ప్రత్యేక నిధులతోనే నగరాభివృద్ధి

**కరీంనగర్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి: ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



జనతా న్యూస్, కరీంనగర్: కరీంనగర్ నగరం వేగంగా అభివృద్ధి చెందాలంటే కేవలం నగరపాలక సంస్థ నిధులతోనే సాధ్యం కాదని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు కేటాయిస్తేనే మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. నగరంలోని 21వ డివిజన్‌లో మున్సిపల్ సాధారణ నిధులతో రూ. 12 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మేయర్ కొలగాని శ్రీనివాస్, స్థానిక కార్పొరేటర్ వరాల నర్సింగ్తో కలిసి గంగుల కమలాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతమంతా గ్రామంగా ఉండేదని, తాను తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో ఇక్కడ కనీస రహదారి సౌకర్యాలు కూడా లేవని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించి కరీంనగర్ నగర అభివృద్ధికి వందల కోట్ల రూపాయలు వెచ్చించారని తెలిపారు. కరీంనగర్ అభివృద్ధికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు ప్రత్యేక నిధులు కేటాయించేలా కృషి చేయాలని కోరారు. రానున్న రెండేళ్లలో బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తుందని, అనంతరం నగర అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, నాయకులు గాదె శ్రీనివాస్, కర్ర సూర్యశేఖర్, ఉప్పు శ్రీనివాస్, డివిజన్ నాయకులు రత్నాకర్, జి.పి. స్వామి, పటేల్ సుధీర్‌రెడ్డి, జీకే యువత సభ్యులు మొగులోజు వెంకట్, తోట కోటేశ్వర్, పటేల్ పొన్నం రాజు, మిడిదొడ్డి నవీన్, సంతోష్ తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# కిసాన్‌నగర్‌లో బీఆర్‌ఎస్‌లో చేరిన పలువురు యువకులు

**గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన గంగుల కమలాకర్**

**యువత ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**



జనతా న్యూస్, కరీంనగర్: నగరంలోని కిసాన్‌నగర్‌లో బీఆర్‌ఎస్ పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం నెలకొంది. 28, 29, 30 డివిజన్లకు చెందిన పలువురు యువకులు మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా యువకులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కిసాన్‌నగర్ గాంధీచౌక్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీలో పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ జెండాలు, నినాదాలతో ప్రాంతంలో సందడి నెలకొంది. స్థానిక మహిళలు మంగళహారతులతో గంగుల కమలాకర్‌కు స్వాగతం పలికారు. అనంతరం గంగుల కమలాకర్ యువకులతో కలిసి బైక్ నడుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు.

## రూ.65 కోట్లతో అభివృద్ధి పనులు

ఈ సందర్భంగా గంగుల కమలాకర్ మాట్లాడుతూ కిసాన్‌నగర్ అభివృద్ధికి బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలోనే బాట పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కిసాన్‌నగర్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. సుమారు రూ. 65 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. గల్లీల్లో రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు, తాగునీరు తదితర మౌలిక వసతులు కల్పించామని చెప్పారు. కిసాన్‌నగర్‌ను నగరంలోని ఇతర ప్రాంతాలకు దీటుగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటామని తెలిపారు.

## యువతకు గులాబీ కండువాలు

ఈ సందర్భంగా పండు సుమిత్, కందుకూరి శివకుమార్, శాంబోరి శ్యామ్, నునావల్ శేఖర్, వడ్దూరి ప్రశాంత్, మెదిరి వామన్ తదితరులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి గంగుల కమలాకర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కొత్తగా చేరిన వారిని కుటుంబ సభ్యులుగా భావించి గౌరవిస్తామని ఆయన తెలిపారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, నగర బీఆర్‌ఎస్ అధ్యక్షుడు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్‌కుమార్ గౌడ్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్, కార్పొరేటర్లు యూసుఫ్, అలీ, మాజీ కార్పొరేటర్లు కంసాల శ్రీనివాస్, ఎడ్ల అశోక్, కుర్ర తిరుపతి, నాంపల్లి శ్రీనివాస్, నక్క కృష్ణ, తోట రాములు, గందె మహేష్, జంగిలి ఐజేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం

**ఏర్పడిన తీవ్ర కరువు పరిస్థితులు**

**పూర్తిగా అడుగంటిన భూగర్భజలాలు**

**తాగునీటికి తీవ్ర ఇబ్బందులు తప్పవా?**

**సాగునీరుపై రైతన్నల ఆశలు గల్లంతే!**

**హైదరాబాద్, అక్టోబర్ 07 :** రాష్ట్రంలో ఎల్‌నినో తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇప్పటికే వర్షాలు పడక నానా ఇబ్బందులకు దారి తీస్తున్నాయి. పలు ప్రాంతాల్లో తీవ్ర కరువు పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మరోవైపు పూర్తిగా భూగర్భజలాలు అడుగంటాయి. నీరు లేక బోరుబావులు ఎండిపోతున్నాయి. రిజర్వాయర్లలో నీటి మట్టాలు గణనీయంగా తగ్గిపోయాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు సాగునీరు అందించడమనేది పెద్ద సవాలుగా మారనుంది. ఇక తాగు నీటి విషయంలో కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశాలు కన్పిస్తున్నాయి. మరోవైపు కృష్ణమ్మ కరుణిస్తున్నా, గోదారి గొంతు తడుపుతున్నా హైదరాబాద్ మహానగరం దప్పిక తీరడం లేదు. దాహంతో అల్లాడిపోతున్న ప్రాంతాలు ఏటికేడు పెరుగుతూనే ఉన్నాయి. ఎల్?నినో ప్రభావంతో నైరుతి తీవ్ర నిరాశ మిగల్చగా వర్షాభావ పరిస్థితులు నగరంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. అడుగంటిన భూగర్భజలాలతో బోరుబావులు ఎండిపోతుండగా రిజర్వాయర్లలో నీటి మట్టాలు గణనీయంగా పడిపోతుండటం కలవరపెడుతోంది. పెరుగుతున్న తాగునీటి సమస్యకు తగ్గట్లు జలమండలి తాగునీటిని సరఫరా చేయలేకపోతుంది. ప్రతి బొట్టును సర్దుబాటు చేస్తూ తాగునీటి అవసరాలను తీరుస్తోంది. అయినా భాగ్యనగరంలోని చాలా బస్తీలు, శివారు ప్రాంతాలు నీటి కోసం అల్లాడిపోతున్నాయి. కోటిన్నరకు పైగా జనాభా ఉన్న భాగ్యనగరానికి కృష్ణా, గోదావరి జలాలతో పాటు సింగూరు, మంజీరా, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్? దాహం తీరుస్తున్నాయి. ఈ రిజర్వాయర్ల నుంచి నిత్యం జలమండలి దాదాపు 600 ఎం?జీడీల నీటిని అంటే 227 కోట్ల 12 లక్షల 46 వేల లీటర్లను సేకరించి సరఫరా చేస్తోంది. కృష్ణానది నుంచి 270 ఎంజీడీలు, గోదావరి నుంచి 162 ఎం?జీడీలు, సింగూరు, మంజీరా నుంచి 120 ఎం?జీడీలు, జంట జలాశయాల నుంచి 45 ఎం?జీడీల తాగునీరు జలమండలి పరిధిలోని 14న్నర లక్షల కనెక్షన్లకు సరఫరా అవుతోంది. అయితే ప్రజల అవసరాలకు మరో 100 నుంచి 200 ఎం?జీడీల నీరు అవసరమవుతోంది. లోటు వం-ష్రపాతంతో బోరుబావులు ఎండిపోవడం వల్ల తమపై ఒత్తిడి పెరుగుతోందని జలమండలి చెబుతోంది. గృహాలతో పాటు వ్యాపార, వాణిజ్య అవసరాల కోసం జలమండలి నీటిపై ఆధారపడటం వల్ల ఇతర ప్రాంతాల్లో కొరత తలెత్తుతోందని స్పష్టం చేస్తోంది.గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ప్రాజెక్టుల్లో నీటిమట్టాలు బాగా తగ్గాయి. 2025లో సెప్టెంబర్ చివరి నాటికి అన్ని ప్రాజెక్టుల్లో కలిపి 25 టీఎంసీల నిల్వ ఉంది. ఈ ఏడాది 15 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ఇప్పటికే సింగూరు, మంజీరా డెడ్ స్టోరేజీకి దగ్గరలో ఉండగా వారం నుంచి అత్యవసర పంపింగ్ ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్నారు. జంట జలాశయాల్లో గతేడాది సెప్టెంబరుతో పోలిస్తే నీటి మట్టాలు గణనీయంగా తగ్గాయి. జూన్?లో స్వల్పంగా వరద వచ్చినప్పటికీ తర్వాత ఆశించిన వర్షాలు లేక పరివాహక ప్రాంతాలు ఎండిపోతున్నాయి.నగరానికి ప్రధాన దిక్కైన నాగార్జున సాగర్?, గోదావరి పంపింగ్ పాయింట్ల వద్ద నీటి నిల్వలు తగ్గుముఖం పట్టాయి. అధికారుల అంచనా ప్రకారం ప్రస్తుత నీటి నిల్వలు రానున్న మూడు నెలలకే సరిపోతాయని భావిస్తున్నారు. మరోవైపు శివారు మున్సిపాలిటీలను గ్రేటర్?లో కలపడంతో వాటికి నీళ్లు ఇచ్చే బాధ్యతను ప్రభుత్వం జలమండలికే అప్పగించింది. కోర్ సిటీలోనే అరకొరగా నీటిని అందిస్తోన్న జలమండలికి శివారు ప్రాంతాలకు నీరు అందించడం సవాలుగా మారింది. ఆ లోటును భర్తీ చేసేందుకు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా సాధ్యమైన త్వరగా ఆచరణలోకి రావడం లేదు. చాలా ప్రాంతాలకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు. దీంతో ప్రస్తుత వర్షాభావ పరిస్థితులను నగర ప్రజలు అర్థం చేసుకొని నీటి దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయాలని జలమండలి కోరుతోంది. మరోవైపు అన్నదాతలు తమ పంటలను కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్నారు. వ్యవసాయ బోర్లకు నిరంతరాయంగా కరెంటు సరఫరా లేకపోవడం, మరోవైపు భూగర్భ జలాలు పడిపోతుండడం కారణంగా పైర్లకు నీరందించడం రైతన్నలకు సవాలుగా మారుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 30.67 లక్షల వ్యవసాయ బోర్ల కనెక్షన్లు ఉన్నాయి. వాటికి ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్?ను సరఫరా చేస్తున్నట్లు డిస్కంలు పేర్కొంటున్నాయి. అయితే నిత్యం అంతరాయం, లో ఓల్టేజీల కారణంగా మోటార్లు కాలిపోతున్నాయని రైతులు వాపోతున్నారు.వ్యవసాయ బోర్లకు ప్రతి సంవత్సరం కరెంటు డిమాండు పెరుగుతోంది. ఉమ్మడి ఏపీ నుంచి కొత్త రాష్ట్రంగా అవతరించిన సమయంలో కేవలం 18 లక్షల వ్యవసాయ బోర్లకు కరెంటు కనెక్షన్లు ఉంటే, నేడు ఆ సంఖ్య 30 లక్షలు దాటింది. అయితే మరో లక్షకుపైగా కనెక్షన్లు కావాలని అన్నదాతలు అడుగుతున్నారు. ఎల్?నినో కారణంగా ఈ వానాకాలంలో వర్షాలు సరిగా కురవవని, ఈ ఏడాది వేసవికి ముందు నుంచే వివిధ అధ్యయనాలు హెచ్చరించాయి. అయితే దీనికి తగ్గట్లు విద్యుత్? పంపిణీ సంస్థ (డిస్కం)లు ముందస్తు చర్యలు తీసుకోలేదనే విమర్శలొస్తున్నాయి.గత సంవత్సరం మార్చి 31 నుంచి నేటి వరకు 31 వేలకు పైగా కొత్త బోర్లకు కనెక్షన్లు ఇచ్చారు. రాష్ట్రంలో రోజుకు సగటున 30.10 కోట్ల యూనిట్ల విద్యుత్? వినియోగిస్తుండగా వాటిలో సుమారు 40 శాతం వ్యవసాయానికే వెళ్తోందని డిస్కంలు అంచనా వేస్తున్నాయి. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈసారి రాష్ట్రంలో వర్షాకాలంలో రికార్డు స్థాయిలో రోజువారీ గరిష్ఠ విద్యుత్? డిమాండు 19,892 మెగావాట్లకు చేరింది. ఎల్‌నినో నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయంగా స్వల్పకాలిక పంటలసాగును ప్రోత్సహించేందుకు సర్కారు సన్నద్ధమైంది. రబీ కార్యాచరణ ప్రణాళికపై జిల్లా అధికారులకు వ్యవసాయ శాఖ దిశానిర్దేశం చేసింది. ఖరీఫ్ సీజన్ నిరుత్సాహంగా ముగిసినందున రబీలో అలాటి పరిస్థితి రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటోంది. ప్రతికూల పరిస్థితులు, వర్షాభావం దృష్ట్యా సాధ్యమైనంత వరకు వరి సాగుచేయవద్దని సర్కార్ సూచిస్తోంది. కాగా రాష్ట్రంలోని మొత్తం 18 జిల్లాల్లో ఉన్న 320 మండలాల్లో కరవు తీవ్రత అత్యధికంగా ఉన్నట్లు ప్రభుత్వం ప్రాథమికంగా గుర్తించింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై సమగ్ర నివేదికను వెంటనే సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) సంజీవ్ జోషి సంబంధిత శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. సచివాలయంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ పనితీరు, తాజా పరిస్థితులపై సీఎస్ మంగళవారం ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాలు సరిగ్గా కురవకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, పంటలు ఎండిపోయి గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, సాగునీటి కొరత ఏర్పడుతోందని పేర్కొన్నారు. ఈ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సూచించారు. కరువు పరిస్థితులపై కేవలం ఉపరితల పరిశీలన కాకుండా క్షేత్రస్థాయి నుంచి వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా సమగ్ర డేటాను సేకరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రణాళిక, రెవెన్యూ, భూగర్భ జలాలు (గ్రౌండ్ వాటర్), వ్యవసాయం, పంచాయతీరాజ్, గ్రామీణ మంచినీటి సరఫరా తదితర కీలక శాఖల నుంచి సమగ్ర సమాచారాన్ని సేకరించాలని ఆదేశించారు. జూన్ నెల నుంచి సెప్టెంబర్ వరకు కొనసాగిన నైరుతి రుతుపవనాల కాలంలో నమోదైన వర్షపాతం, భూగర్భ జలాల మట్టాలు, పంట విస్తీర్ణం, తేమ శాతం సహా నిర్దేశిత 12 ప్రామాణిక అంశాలను పరిగణనలోకి తీసుకొని కరువు ప్రభావిత మండలాలను కచ్చితంగా గుర్తించాలని స్పష్టం చేశారు. ఈ ప్రక్రియ అంతా పూర్తి చేసి, అక్టోబర్ మాసాంతంలోపు పూర్తిస్థాయి కరువు నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం, పంట నష్టాలు, సహాయక చర్యలపై చర్చించేందుకు ప్రభుత్వం త్వరలోనే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని యోచిస్తున్నందున, స్పష్టమైన నివేదికను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు.

# ఆలయాల అభివృద్ధికి భారీగా నిధులు

**హుస్నాబాద్ నియోజకవర్గానికి రూ.6.15 కోట్లు మంజూరు**

**దేవాదాయ శాఖ పరిపాలనా ముందస్తు అనుమతులు జారీ**

హుస్నాబాద్,జనత న్యూస్:హుస్నాబాద్ నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రత్యేక చొరవతో ఆలయాల పునర్నిర్మాణ, విస్తరణ పనులకు దేవాదాయ శాఖ పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. నియోజకవర్గంలోని మూడు ప్రధాన దేవాలయాలకు రూ.6.15 కోట్ల వ్యయంతో పనులు చేపట్టనున్నారు.

**దేవాలయాల వారీగా నిధుల కేటాయింపులు**

- కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానం (రూ.3.80 కోట్లు):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొత్తకొండలోని శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో రూ.65 లక్షలతో 5 అంతస్తుల ప్రధాన రాజగోపురం, రూ.1.06 కోట్లతో ప్రాకార మండపం, రూ.70 లక్షలతో దక్షిణ, పశ్చిమ రాజగోపురాలు, రూ.1.04 కోట్లతో కార్యాలయ భవనంతో పాటు లక్ష్మీ గణపతి, ఆంజనేయస్వామి ఆలయాల నిర్మాణ పనులు చేపట్టనున్నారు.
- పొట్లపల్లి రాజేశ్వరస్వామి ఆలయం (రూ.1.50 కోట్లు):సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లిలోని శ్రీ స్వయంభూ రాజేశ్వరస్వామి ఆలయంలో రూ.1 కోటి వ్యయంతో ప్రాకార మండపం, రూ.50 లక్షలతో 5 అంతస్తుల రాజగోపురం మిగిలిన పనులను పూర్తి చేయనున్నారు.
- హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ ఆలయం (రూ.85 లక్షలు):హుస్నాబాద్‌లోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో రూ.40 లక్షలతో పట్నాల మండపం, రూ.40 లక్షలతో బోనాల మండపం, రూ.5 లక్షలతో ప్రసాదం తయారీ కాంప్లెక్స్ నిర్మించనున్నారు.
- ఈ పనులన్నింటినీ ఆలయాల వద్ద ఉన్న నిర్ణీత డిపాజిట్ల (FDR) నిధుల నుంచి నిబంధనల ప్రకారం ఖర్చు చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. హుస్నాబాద్ ప్రాంతంలోని ఆధ్యాత్మిక క్షేత్రాల అభివృద్ధికి నిధులు కేటాయించడంపై భక్తులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

# లక్ష్మీపూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**200 మందికి పైగా ప్రజలకు వైద్య పరీక్షలు**



జనతా న్యూస్, బెజ్జంకి, అక్టోబర్ 7: బెజ్జంకి మండలం లక్ష్మీపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో ఐరా అక్కిరా ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ముక్కిస కవిత రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో గ్యాస్ట్రో సర్జన్ డాక్టర్ దిలీప్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీలక్ష్మి రెడ్డి వైద్య సేవలు అందించారు. శిబిరానికి గ్రామం నుంచి 200 మందికి పైగా ప్రజలు హాజరై బీపీ, షుగర్, మూత్రం, థైరాయిడ్ తదితర పరీక్షలు చేయించుకున్నారు. వైద్యులు పరీక్షల అనంతరం ప్రజలకు తగిన సలహాలు, సూచనలు అందించడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముక్కిస కవిత రత్నాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ఐరా అక్కిరా ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దిలీప్ రెడ్డి, డాక్టర్ శ్రీలక్ష్మి రెడ్డిలకు గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగాధర హరీష్, వార్డు సభ్యులు పాకాల శ్రీనివాస్ రెడ్డి, అనసూర్య, అర్జున్, మంజుల, ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు సుధాకర్ రెడ్డి, రామ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజిరెడ్డి, రామకృష్ణారెడ్డి, మధుకర్ రెడ్డి, అనిల్, ఎం.డి. అసిముద్దీన్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం.. ఆరోగ్యకరమైన సమాజానికి తొలి అడుగు

**పోషకాహారం ప్రతి బిడ్డ హక్కు: సర్పంచ్ పులి రమేష్**



జనతా న్యూస్, బెజ్జంకి, అక్టోబర్ 7: బెజ్జంకి మండలం వడ్లూరు గ్రామంలో బుధవారం అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వడ్లూరు సర్పంచ్ పులి రమేష్ మాట్లాడుతూ పోషకాహారం ప్రతి బిడ్డ హక్కు అని, ఆరోగ్యవంతమైన బిడ్డే గ్రామ భవిష్యత్తుకు బలమైన పునాది అని అన్నారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగరాణి మాట్లాడుతూ తల్లులు, పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రత, సమతుల్య ఆహారం, పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించామని తెలిపారు. “పోషణపై అవగాహన పెంచుదాం.. ఆరోగ్యకరమైన తరాలను నిర్మిద్దాం” అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సరోజ, ఉపసర్పంచ్ మరియా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడీ ఆయాలు, ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెకూ ప్రజాపాలన!

**చిగురుమామిడి మండలంలో**

**మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన**

**ప్రజాసమస్యల పరిష్కారానికే**

**‘పల్లె పల్లెకు పొన్నం అన్న’**



చిగురుమామిడి,జనత న్యూస్:ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు ఏ మేరకు అందుతున్నాయో నేరుగా తెలుసుకోవడానికే ‘పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన’ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.బుధవారం చిగురుమామిడి మండలంలోని ముదిమాణిక్యం, రామంచ, ములకనూరు, పీచుపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు.ఈ పర్యటనలో భాగంగా వివిధ గ్రామాల్లో లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.సీతారాంపూర్‌లో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న స్వయం సహాయక సంఘాల భవనానికి (వీవో) మంత్రితో పాటు స్థానిక నాయకులు శంకుస్థాపన చేశారు. మహిళా సాధికారతలో భాగంగా వివిధ గ్రామాల స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాల చెక్కులను అందజేశారు. ఆయా గ్రామాల్లో ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాలను స్వయంగా పరిశీలించి, ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలు స్వీకరించారు.రామంచ నుంచి ములకనూరు వరకు నిర్మించే ఆర్అండ్‌బీ రహదారికి రూ.3.60 కోట్లు మంజూరయ్యాయని, వాగులపై కల్వర్టుల నిర్మాణం పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సీతారాంపూర్ ఎక్స్‌రోడ్డు వద్ద పల్లె వెలుగు బస్సులు నిలిపేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పీచుపల్లిని సోలార్ విద్యుత్ వినియోగంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. జలసిరి పథకం కింద ప్రతి ఇంట్లో రూ.6,500 ప్రభుత్వ సాయంతో ఇంకుడు గుంతలు, పొలాల్లో పంటకుంటలు నిర్మించుకోవాలని రైతులను కోరారు. సాంప్రదాయ పంటలతో పాటు ఆయిల్‌పామ్ సాగువైపు మళ్లి ఆర్థిక స్వావలంబన సాధించాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లో విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ, రహదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో షర్మిల, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి,సింగిల్ విండో చైర్మన్ రవిందర్, తహశీల్దారు కనుకయ్య, ఎసిపి విజయకుమార్, మండల వివిధ శాఖల అధికారులు స్థానిక సర్పంచ్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.





# రెడ్‌క్రాస్ నూతన కార్యవర్గానికి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సన్మానం

**మానవతా సేవల్లో రెడ్‌క్రాస్‌ది విశిష్ట పాత్ర**




జనతా న్యూస్, కరీంనగర్: భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ మానవతా సేవల్లో విశిష్ట పాత్ర పోషిస్తోందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో కరీంనగర్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నూతన పాలకవర్గాన్ని సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సహాయం అందించడంతో పాటు రక్తదాన శిబిరాల నిర్వహణ, ఆరోగ్యం, పరిశుభ్రత, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించడం రెడ్‌క్రాస్ సొసైటీ ప్రధాన సేవల్లో భాగమని తెలిపారు. యువతలో సేవా భావం, స్వచ్ఛంద సేవా స్ఫూర్తి, మానవతా విలువలను పెంపొందించడంలో సంస్థ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ రెడ్‌క్రాస్ సేవలను వినియోగించుకోవాలని, సంస్థ విలువలను పరిరక్షించేందుకు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ నూతన పాలకవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించారు. గౌరవ చైర్మన్ పీ. కేశవరెడ్డి, ఛైర్మన్ సంగెం లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు వి. రాధాకృష్ణారెడ్డి, కోశాధికారి గోనె శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే. మహేశ్వర్, యువజన సమన్వయకర్త ఎం. రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, పీ. విద్యాసాగర్, సీహెచ్. సురేష్, పి. శ్రీహరి రెడ్డి, ఆర్. శ్రీనివాస్, పి. నరేందర్, హెచ్. రాజిరెడ్డి, కే. మనోహరావు, ఏ. మునిందర్ తదితరులు సన్మానం పొందారు. కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా టీఎన్‌జీవోస్ అధ్యక్షులు, ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి, టీఎన్‌జీవోస్ రాష్ట్ర బాధ్యులు సర్దార్ హర్మిందర్ సింగ్, టౌన్ అధ్యక్షులు రాజేష్ భరద్వాజ్, టౌన్ కార్యదర్శి సుమంత్ రావు, అల్ఫోర్స్ విద్యాసంస్థల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సుందరగిరి గడ్డపై జానపద జాతర!






**కనుకవ్వ బతుకమ్మ పాట 2026**

**కోలాహలంగా ‘కనకవ్వ’ బతుకమ్మ పాట చిత్రీకరణ**

**గాయని కనకవ్వ, ‘జబర్దస్త్’ యోధ సందడితో**

**గ్రామంలో పండుగ వాతావరణం**

చిగురుమామిడి,జనత న్యూస్:కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామం బుధవారం పండుగ శోభతో పరవశించిపోయింది. ప్రముఖ తెలంగాణ జానపద గాయని కనకవ్వ గ్రామానికి విచ్చేయడంతో ఊరంతా ఉత్సాహభరితంగా మారింది. రాబోయే పండుగను పురస్కరించుకుని రూపొందిస్తున్న శ్రీ ఫిల్మ్ మ్యూజిక్ ప్రెజెంటేషన్ లో ‘బతుకమ్మ 2026’ ప్రత్యేక జానపద గీతం వీడియో చిత్రీకరణ సుందరగిరిలోని ప్రకృతి రమణీయ ప్రాంతాల్లో అత్యంత వైభవంగా జరిగింది.ఈ పాటలో కనుకవ్వకు తోడుగా ‘జబర్దస్త్’ ఫేమ్ నటి యోధ నటించారు. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా సాగిన ఈ చిత్రీకరణలో గ్రామ మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ ఆడారు. కనకవ్వ, యోధల సందడితో గ్రామంలో ముందస్తు పండుగ సంబరాలు అంబరాన్నంటాయి.

**కళాకారులకు ఘన స్వాగతం**

గ్రామానికి విచ్చేసిన కళాకారులకు సర్పంచ్ జంగ శిరీష రమణారెడ్డి, గ్రామ ప్రజల తరఫున ఘనంగా స్వాగతం పలికారు. షూటింగ్ నిర్విఘ్నంగా సాగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పంచాయతీ తరఫున సమకూర్చారు. సుందరగిరి వంటి గ్రామంలో ఇటువంటి పెద్ద ప్రాజెక్ట్ షూటింగ్ జరగడం ఊరికి మంచి గుర్తింపు తెచ్చిపెట్టిందని, గ్రామ ప్రతిష్టను పెంచిందని ప్రజాప్రతినిధులు ఆనందం వ్యక్తం చేశారు. కనకవ్వను, చిత్రీకరణను ప్రత్యక్షంగా తిలకించేందుకు గ్రామస్థులతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

**అలరించనున్న బతుకమ్మ పాట**

‘శ్రీ ఫిల్మ్ మ్యూజిక్’ సమర్పణలో రూపుదిద్దుకుంటున్న ఈ పాటను బాషం పోచవ్వ, ఎ. నాగేశ్వరమ్మ నిర్మించగా, ఎ. అశోక్ సహ నిర్మాతగా వ్యవహరించారు. దర్శకత్వం, ఛాయాగ్రహణం (డిఓపి), కూర్పు (ఎడిటింగ్) బాధ్యతలను అరుణ్ కొలుగూరి నిర్వహించారు. పాలోజీ గంగాచారి సాహిత్యం అందించగా, వెంకట్ అజ్మీర్ సంగీతాన్ని సమకూర్చారు. సన్ని గణేష్ నృత్య దర్శకత్వం వహించారు. అంజి,చిరంజీవి,రవి నటించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ మేడబోయిన రాజు, మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి,రిటైర్ టీచర్ చికోటి రమణయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు,సహకారం అందించిన గ్రామస్థులు ఆవుల శ్రీనివాస్, బొల్లబత్తిని మహెష్, బరిగెల మహేందర్, రెడ్డి శ్రీనివాస్, నల్లగొని సురేష్,మాహిళ సంఘం విఒఎ లు ఎనగందుల లత,తాళ్ళపల్లి వసంత తదితరులు ఉన్నారు.

# ఓటు, సీటు చోరీ పేటెంట్ కాంగ్రెస్‌దే



## ఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధ సంస్థ.. సీఈసీ తప్పు చేస్తే కోర్టులో తేల్చుకోవాలి: బండి సంజయ్

## కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు: కేంద్ర మంత్రి

జనతా న్యూస్, కరీంనగర్: ఓటు, సీటు చోరీకి పేటెంట్ హక్కులు కాంగ్రెస్‌కే ఉన్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. దేశంలో తొలి ఓటు, సీటు చోరీకి కాంగ్రెస్ తెరలేపిందని విమర్శించారు. ప్రధాని నరేంద్రమోదీకి ఓటు, సీటు చోరీ చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ప్రధాని మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని బీజేపీ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో గీతాభవన్ చౌరస్తా నుంచి హౌసింగ్ బోర్డు కాలనీ పదవ చౌరస్తా వరకు 'సేవా జ్యోతి' ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన 'వికసిత్ భారత్ సంకల్ప సభ'లో కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధాని మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ వర్చువల్‌గా ప్రసంగించారు. కార్యక్రమం అనంతరం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారి శాంతికుమార్, జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, కార్పొరేటర్లతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు.

### మోదీకి ఓటు చోరీ చేయాల్సిన అవసరం లేదు

దేశం, ప్రజల కోసం ప్రధాని మోదీ 25 ఏళ్లుగా సేవలందిస్తున్నారని బండి సంజయ్ అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. మోదీకి సొంత కుటుంబం లేదని, దేశ ప్రజలే ఆయన కుటుంబమని పేర్కొన్నారు. డబ్బు, బినామీ ఆస్తులు, వారసత్వ రాజకీయాల అవసరం ఆయనకు లేదన్నారు. ప్రధాని పదవి నుంచి దిగిపోయిన తర్వాత కూడా సామాన్యుడిలా ప్రజాసేవలో కొనసాగగల వ్యక్తి మోదీ అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్, ఇతర రాజకీయ పార్టీల ప్రచారాన్ని నమ్మి యువత మోసపోవద్దని, మోదీ రాజకీయ నేపథ్యం, దేశానికి అందించిన సేవలను పరిశీలించాలని సూచించారు. 2014కు ముందు, ప్రస్తుతం దేశంలో వచ్చిన మార్పులను ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు.

ఎన్నికల సంఘంపై విమర్శలు సరికాదుఎన్నికల సంఘం రాజ్యాంగబద్ధమైన సంస్థ అని, అది బీజేపీ జేబు సంస్థ కాదని బండి సంజయ్ అన్నారు. రాజ్యాంగ సంస్థలను రాజకీయ ప్రయోజనాల కోసం బదనాం చేయడం ప్రజాస్వామ్యానికి నష్టమని పేర్కొన్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే కోర్టును ఆశ్రయించాలని సూచించారు. రాహుల్ గాంధీ ఎన్నికల సంఘాన్ని కలవాలనుకుంటే నిబంధనల ప్రకారం అపాయింట్‌మెంట్ తీసుకోవచ్చని, వందల మందితో వెళ్లడం వల్ల భద్రతా చర్యలు తప్పవని అన్నారు.

### ఓటర్ల జాబితాపై కాంగ్రెస్ ప్రశ్నించడమేంటి?

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం కూడా ఎన్నికల సంఘం బాధ్యత అని బండి సంజయ్ అన్నారు. మృతుల పేర్లు ఓటర్ల జాబితాలో ఉండటంపై గతంలో కాంగ్రెస్ నేతలే ప్రశ్నించారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో భోగస్, డూప్లికేట్ ఓట్లు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు గతంలో చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, వాటిని తొలగించే ప్రక్రియ చేపడితే అభ్యంతరం ఎందుకని ప్రశ్నించారు. తెలంగాణలో అక్రమ చొరబాటుదారుల ఓట్లపై కూడా గతంలో ఆరోపణలు వచ్చాయని, ఓటర్ల జాబితాలో అక్రమంగా ఉన్న పేర్లను తొలగించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎన్నికల సంఘానికి, బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేస్తూ, ఎన్నికల సంఘం తప్పు చేస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించారు.

### కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శలు

కేసీఆర్ భూ వివాదాల అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది రాజకీయ డ్రామా మాత్రమేనని బండి సంజయ్ ఆరోపించారు. బీఆర్ఎస్ అవినీతిపై చర్యలు తీసుకునే ధైర్యం కాంగ్రెస్‌కు లేదని విమర్శించారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలపై పోరాడే దమ్ము బీఆర్ఎస్‌కు లేదని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య చీకటి ఒప్పందాలు ఉన్నాయని ఆరోపించారు.

### పార్టీ ఏ బాధ్యత ఇచ్చినా నిర్వహిస్తా

బీజేపీ తనకు అనేక పదవులు, అవకాశాలు కల్పించిందని బండి సంజయ్ అన్నారు. పదవుల కోసం పాకులాడే వ్యక్తిని కాదని, పార్టీ ఏ బాధ్యత అప్పగించినా శిరసావహిస్తానని తెలిపారు. కార్యకర్తగా పార్టీ కోసం పనిచేస్తానని స్పష్టం చేశారు.

# కరీంనగర్‌లో ఘనంగా బీజేపీ 'సంకల్ప సభ', 'సేవా జ్యోతి' కార్యక్రమాలు

### 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి: సాయిని మల్లేశం



జనతా న్యూస్, కరీంనగర్: ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినోత్సవం, సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నగరంలో 'సంకల్ప సభ', 'సేవా జ్యోతి' కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. కేంద్ర మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా తొలుత తెలంగాణ చౌక్ నుంచి హౌసింగ్ బోర్డు చౌరస్తా వరకు బీజేపీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హౌసింగ్ బోర్డు చౌరస్తాలో ఏర్పాటు చేసిన ప్రత్యేక తెరపై ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సందేశాలను పార్టీ శ్రేణులు వీక్షించారు. పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ప్రధాని మోదీ చేసిన సూచనలను కార్యకర్తలు ఆలకించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం మాట్లాడుతూ 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు ప్రతి కార్యకర్త నిబద్ధతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతూ పార్టీ శ్రేణులతో ప్రత్యేక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ సునీల్‌రావు, కరీంనగర్ బీజేపీ ఇన్‌చార్జి, రాష్ట్ర నాయకులు శాంతికుమార్, మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుకొండ నాగేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాసరావు, పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు, వివిధ మోర్చాల అధ్యక్షులు సంఘ నరేష్, నిర్మలరెడ్డి, శ్రీనివాస్‌నాయక్, బత్తుల లక్ష్మీనారాయణ, ఆకుల రాజేందర్, మోతే గంగారెడ్డితో పాటు కార్పొరేటర్లు, జోన్, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్‌రెడ్డి



జనతా న్యూస్, కరీంనగర్: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. శ్రీనివాస్‌రెడ్డి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఈవీఎం, వీవీప్యాట్ గోదాంను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి సమగ్ర నివేదికలను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించిన ఏర్పాట్లపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరును పరిశీలించారు. విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఈవీఎం, వీవీప్యాట్ గదుల్లోని ఏర్పాట్లను పరిశీలించి భద్రతా చర్యలను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్, బీఆర్ఎస్ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, సీపీఎం ప్రతినిధి మిలకూరి వాసుదేవారెడ్డి, టీడీపీ ప్రతినిధి ఎర్రబెల్లి రవీందర్, ఎంఐఎం ప్రతినిధి మజిత్ హుస్సేన్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దాచారంలో గ్రామసభ.. ఉపాధి హామీ పనులపై సోషల్ ఆడిట్

జనతా న్యూస్, బెజ్జంకి, అక్టోబర్ 7: బెజ్జంకి మండలంలోని దాచారం గ్రామంలో బుధవారం గ్రామసభ నిర్వహించి ఉపాధి హామీ పథకం పనులపై సోషల్ ఆడిట్ చేపట్టారు. సోషల్ ఆడిట్ అధికారి సురేందర్ హాజరై గ్రామంలో పూర్తయిన ఉపాధి హామీ పనులను పరిశీలించారు. పనుల నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేసి, పనులు నిబంధనల ప్రకారం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బైరమానస రాజేందర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దీటి బాలనర్సు, గ్రామ కార్యదర్శి సురేష్, టీఏ మాధవి, వార్డు సభ్యులు రాజు, అశోక్, మహేష్, సోనీ, కవిత, బొడిగ రామచంద్రం, నరేష్, భాస్కర్, సతీష్, మహిళలు, యువత, ఉపాధి హామీ మేటీ రమ, కూలీలు, వివిధ శాఖల ఉద్యోగులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాలపై అప్రమత్తతే రక్షణ కవచం

### అనుమానాస్పద లింకులను క్లిక్ చేయొద్దు.. ఓటీపీ, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పొద్దు

### కరీంనగర్ సీపీ గౌష్ ఆలం, ఐపీఎస్




జనతా న్యూస్, కరీంనగర్, అక్టోబర్ 7: సాంకేతికత పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరగాళ్లు కొత్తకొత్త పద్ధతుల్లో ప్రజలను మోసం చేస్తున్నారని, సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండటమే రక్షణ కవచమని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో రూపొందించిన 'పాజ్ ఫర్ సేఫ్టీ: ఆగండి.. ఆలోచించండి.. సరిచూసుకోండి' అవగాహన పోస్టర్‌ను ఆస్ట్రా కన్వెన్షన్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నకిలీ ఇన్‌వాయిస్‌లు, పర్చేజ్ ఆర్డర్లతో జరిగే వ్యాపార మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చెల్లింపులకు ముందు వెండర్, బ్యాంకు ఖాతా వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. ఇంటి నుంచే పని చేస్తూ భారీగా డబ్బు సంపాదించవచ్చంటూ వచ్చే పార్ట్‌టైమ్ ఉద్యోగ ఆఫర్లను నమ్మవద్దన్నారు. నిజమైన సంస్థలు ముందస్తుగా రిజిస్ట్రేషన్ రుసుములు అడగవని తెలిపారు. తక్షణ రుణాల పేరుతో గుర్తుతెలియని యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని, వాటి ద్వారా వ్యక్తిగత సమాచారం, ఫొటోలు, ఫోన్ నంబర్లను సేకరించి వేధింపులకు పాల్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. బ్యాంకు అధికారులు, పోలీసులమంటూ బెదిరించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు, వ్యక్తిగత వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు. ఆన్‌లైన్ షాపింగ్‌లో భారీ డిస్కౌంట్ల పేరుతో సోషల్ మీడియాలో వచ్చే అనుమానాస్పద లింకులు, నకిలీ వెబ్‌సైట్లను నమ్మి ముందస్తుగా డబ్బులు చెల్లించవద్దని సీపీ సూచించారు.

### మోసానికి గురైతే వెంటనే 1930కు ఫోన్ చేయాలి

సైబర్ మోసానికి గురైన వారు ఏమాత్రం ఆలస్యం చేయకుండా 1930 జాతీయ సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని సీపీ సూచించారు. అలాగే ఌఎవఎతీఌతీఅవవ.స్త్రశీజ.అఅ అధికారిక పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయాలని తెలిపారు. సైబర్ నేర రహిత సమాజ నిర్మాణానికి ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయవద్దని కోరారు. కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, టౌన్ ఇన్‌స్పెక్టర్లు, సైబర్ విభాగం ఎస్సైలు అనూష, పోలీసు సిబ్బంది, ఎస్ఆర్ జూనియర్ ప్రైవేట్ కళాశాల జోనల్ ఇన్‌చార్జి తిరుపతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురం, మల్కాపూర్‌లో విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్

### శాంతిభద్రతల పరిరక్షణకే ముమ్మర తనిఖీలు: రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్

### ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. అనుమానితుల సమాచారం పోలీసులకు అందించాలి




జనతా న్యూస్, కొత్తపల్లి/కరీంనగర్: కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మీపురం, మల్కాపూర్ గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా పోలీసులు బుధవారం సాయంత్రం విస్తృతంగా కార్డన్ అండ్ సెర్చ్, కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్ పర్యవేక్షణలో, కొత్తపల్లి ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు తనిఖీలు చేపట్టాయి. గ్రామాల్లోని ప్రతి వీధిలో పోలీసులు తనిఖీలు నిర్వహించి అనుమానిత వ్యక్తుల వివరాలను ఆరా తీశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రూరల్ ఏసీపీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అపరిచితులు లేదా అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసపూరిత లింకులు, అనుమానాస్పద ఫోన్ కాల్స్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నేరాల నియంత్రణలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని, కాలనీలు, వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఇన్‌స్పెక్టర్ బిల్లా కోటేశ్వర్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com